తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ శనివారం, 20 జూలై 2024 పేజీల్-12

## స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ

### ముసాయిదా సిద్ధం చేయాలని సిఎం ఆదేశం

**హైదరాబాద్,జూలై19:** ఢిల్లీ, హర్యానా తరహాలో స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముసాయిదా సిద్ధం చేయాలని సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. సెక్రటేరియేట్ లో స్కిల్ వర్సిటీ అధికారులతో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క సుదీర్ఘంగా చర్చించారు. ముసాయిదాలోని అంశాలపై పలు సూచనలు జారీ చేశారు. యూనివర్సిటీల్లో సర్టిఫికెట్ కోర్సులు, డిప÷-లొమా కోర్సులకు సంబంధించి..సీఎం, డిప్యూటీ సీఎంలకు వివరించారు అధికారులు. కోర్సుల విషయంలో డిమాండ్ ఎక్కువగా ఉన్న రంగాలపై దృష్టిపెట్టాలన్నారు రేవంత్ రెడ్డి. శిక్షణ పూర్తైన విద్యార్థులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి కంపెనీలతో ముందుగానే మాట్లాడాలని సూచించారు. స్కిల్ వర్సిటీ విషయంలో రాజీపడొద్దన్న రేవంత్.. పూర్తిస్థాయి మ-ుసాయిదాను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# క్యాబ్ డ్రైవర్ల కష్టాల జర్నీ

## వెంటాడుతున్న ఆర్థిక ఇబ్బందులు

- సమస్యలపై ఒక సంస్థ జరిపిన ప్రత్యేక సర్వేలోఆసక్తికరఅంశాలు
- క్యాబ్ డ్రైవర్లనుచూసివీరిఉద్యోగం చాలా బాగుంటుందన్న భావన
- వారంలో 60 గంటలు పనిచేసినా ఆదాయంరాక ఆర్థికంగాఅవస్థలు
- దేశవ్యాప్తంగాదాదాపు1200 మంది డ్రైవర్లు.. మూడునగరాల్లోసర్వే
- ఆర్థికఇబ్బందులకు కారణాలు.. సమస్యలకు పరిష్కారమార్గాలు



**కార్లలో తిరగడానికి మనందరం ఇష్టపడతాం. కానీ ఖర్చు కొంచెం ఎక్కువ కావడంతో బస్సులలో ప్రయాణిస్తాం. అత్యవసర సమయంలో, తొందరంగా వెళ్లాల్సి వచ్చినప్పుడు క్యాబ్ లను బుక్ చేసుకుని ప్రయాణం సాగిస్తాం. ఎప్పుడూ కార్లలోనే తిరిగే క్యాబ్ డ్రైవర్లను చూసి వీరి ఉద్యోగం చాలా బాగుంటుందని భావిస్తాం. కానీ 70 శాతంమందిక్యాబ్ డ్రైవర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వారంలో దాదాపు 60 గంటలు పని చేసినా సరైన ఆదాయం రాక ఆర్థికంగా అవస్థలు పడుతున్నారు.**
**దేశంలోని యువత నేడు ఉద్యోగ, వ్యాపార రంగాలలో దూసుకువెళుతున్నారు. అలాగే స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకుంటున్నారు.**

చెన్నూరి అన్వేషి
ప్రత్యేక ప్రతినిధి ప్రజాజ్యోతి :

స్వయం ఉపాధికి సంబంధించి ఎక్కువగా మోటారు రంగంపై ఆధారపడ్డారు. ముఖ్యంగా పట్టణాల్లో మనకు క్యాబ్ లు ఎక్కువగా కనిపిస్తాయి. వాటిని నడుపుతూ చాలామంది జీవనం సాగిస్తున్నారు. ఇటీవల ఓ సంస్థ క్యాబ్ డ్రైవర్ల ను సర్వే చేసి అనేక ఆసక్తికర విషయాలను వెలుగులోకి తీసుకువచ్చింది. వారు పడుతున్న కష్టాలు, ఇబ్బందులను తెలియజేసింది. ప్లాట్ ఫాం కంపెనీలలో పనిచేసే క్యాబ్ డ్రైవర్లు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించింది.

**క్యాబ్ డ్రైవర్లనుచూసివీరిఉద్యోగం చాలా బాగుంటుందన్న భావన**

కార్లలో తిరగడానికి మనందరం ఇష్టపడతాం. కానీ ఖర్చు కొంచెం ఎక్కువ కావడంతో బస్సులలో ప్రయాణిస్తాం. అత్యవసర సమయంలో, తొందరంగా వెళ్లాల్సి వచ్చినప్పుడు క్యాబ్ లను బుక్ చేసుకుని ప్రయాణం సాగిస్తాం. ఎప్పుడూ కార్లలోనే తిరిగే క్యాబ్ డ్రైవర్లను చూసి వీరి ఉద్యోగం చాలా బాగుంటుందని భావిస్తాం. కానీ 70 శాతంమందిక్యాబ్ డ్రైవర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వారంలో దాదాపు 60 గంటలు పనిచేసినా సరైన ఆదాయం రాక ఆర్థికంగా అవస్థలు పడుతున్నారు.

**దేశవ్యాప్తంగాదాదాపు1200 మంది డ్రైవర్లు.. మూడునగరాల్లో సర్వే:**

దేశవ్యాప్తంగా మూడు నగరాల్లో దాదాపు 1200 మంది క్యాబ్ డ్రైవర్లను సర్వే చేసిన తర్వాత ఆ సంస్థ ఒక నివేదికను వెల్లడించింది. దానిప్రకారంక్యాబ్ డ్రైవర్లకష్టాలు
- ప్రతి వారం 60 గంటలకు పైగా మిగతా 2లో..

## రైతు సంక్షేమానికి పాల్పడ్డ ఘనత కెసిఆర్‌దే

- అనేక పథకాలతో వారికి అండగా నిలిచారు
- ఇప్పడే రైతులు నానాయాతన పడుతున్నారు
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్‌రావు విమర్శలు

**హైదరాబాద్,జూలై19:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతును రాజు చేశారు. దండగన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్‌దేనని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రెండు దఫాలుగా పంటల రుణమాఫీ చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతుకు, అతని కుటుంబానికి ఆర్థిక భరోసా నింపారు. కొత్త ప్రాజెక్టులతో పాటు పెండింగ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించి రైతులకు కరెంట్ కష్టాల నుంచి విముక్తి చేశారు. వీటన్నింటితో పాటు మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి.. రైతులను రాజులుగా తయారు చేశారు కేసీఆర్. కానీ అదే కాంగ్రెస్ గవర్నమెంట్‌లో రైతులు అరిగోస పడుతున్నారు. మిగతా 2లో..



# ఉజ్జయిని మహంకాళి బోనాలకు భారీగా ఏర్పాట్లు

- ఆది, సోమవారాల్లో రెండ్రోజులు బోనాల ఉత్సవాలు
- 1500 మంది పోలీసులతో భారీగా బందోబస్తు
- మహిళ భద్రత కోసం షీ టీంల గస్తీ
- క్యూ లైన్లలో కలిపి మొత్తం 100 సీసీ కెమెరాలు
- హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ వెల్లడి

**హైదరాబాద్,జూలై19:**
సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ చెప్పారు. 21,22న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు జరగనున్నాయని తెలిపారు. ఆదివారం మహంకాళి బోనాలు,ఆ తర్వాత రోజు రంగం, అంబారీ కార్యక్రమం ఉంటుందన్నారు. బోనాల జాతర సందర్భంగా ఈ సారి నెల రోజుల నుంచి ఏర్పాట్లపై కసరత్తు చేశామని చెప్పారు. మహంకాళి బోనాలకు 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. టెంపుల్ చుట్టూ పక్కల క్యూ లైన్లలో కలిపి మొత్తం 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని డీసీపీ రష్మి పెరుమాళ్ వెల్లడించారు. మిగతా 2లో..



## రైతు సంక్షేమానికి పాల్పడ్డ ఘనత కెసిఆర్‌దే

మొదటిపేజీ తరువాయి..

లక్ష రూపాయాల వరకు రుణమాఫీ అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. చివరకు లక్ష వరకు రుణాలున్న చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రేవంత్ సర్కార్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. రేషన్ కార్డు లేదని చాలా మందికి రుణాలు మాఫీ చేయలేదని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కేసీఆర్ హయాంలో సాగుకు స్వర్ణయుగం.. లక్ష కోట్లకు పైగా సంక్షేమం జరిగిందని తెలిపారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రైతన్నకు నేరుగా లక్షల కోట్ల రూపాయాల ఆర్థిక సాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు.రైతుభంధు పథకం కింద 69 లక్షల మంది రైతులకు రూ. 72,972 కోట్లు అందించారు. 11 వేల మంది రైతు కుటుంబాలకు రైతుబీమా కింద రూ. 6,488 కోట్లు అందజేశారు. రెండు దఫాల్లో రూ. 29,144.61 కోట్ల రుణమాఫీ చేశారు. ఇతర రైతు సంక్షేమ పథకాల కింద రూ.11.401 కోట్లు ఖర్చు పెట్టారు. కేవలం ఈ పథకాల ద్వారానే రైతులకు అందిన ఆర్థిక సాయం రూ. 1,20,005 కోట్లు.. దేశ చరిత్రలో ఇది ఆల్ టైం రికార్డ్ అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# క్యాబ్ డ్రైవర్ల కష్టాల జర్నీ

మొదటిపేజీ తరువాయి..

పనిచేసినప్పటికీ ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదని 70 శాతం క్యాబ్ డ్రైవర్లు తెలియజేశారు.

అధిక పని గంటల కారణంగా అనారోగ్య సమస్యల బారిన పడ్డామని 60 శాతం మంది ఆవేదన వ్యక్తం చేశారు.

– క్యాబ్ పై వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ కష్టంగా మారుతోందని 50 శాతం మంది తెలిపారు. దీంతో రుణాలు పెరిగిపోతున్నాయన్నారు.

– క్యాబ్ లు రోజురోజుకూ పెరిగిపోవడంతో వీరి మధ్య పోటీ నెలకొని డిమాండ్ తగ్గిపోతోంది. కొన్ని నగరాల్లో డ్రైవర్లు ఖర్చుల తర్వాత గంటకు రూ. 250 కంటే తక్కువ ఆదాయం సంపాదిస్తున్నారు.

– డ్రైవర్లలో 75 శాతం మంది ప్లాట్‌ఫారం కంపెనీల ద్వారా దోపిడీకి గురవుతున్నట్లు భావిస్తున్నారు.

### క్యాబ్ డ్రైవర్ల ఆర్థిక ఇబ్బందులకు కారణాలు

క్యాబ్ డ్రైవర్ల ఆర్థిక ఇబ్బందులకు అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైన వాటిని తెలుసుకుందాం.

– డ్రై రన్‌లు,ఎక్కువ సేపు పికప్‌లు, ట్రాఫిక్ జామ్యాలు, వేచి ఉండటం, కస్టమర్ రద్దు తదితర కారణాలతో నష్టం కలుగుతోంది. వారి ఆర్థిక ఇబ్బందులను మరింత తీవ్రతరం చేసే ప్రధాన కారణాలలో వీటిని ప్రధానంగా చెప్పవచ్చు.

– అధిక వాహన నిర్వహణ ఖర్చులు, భారీ ప్లాట్‌ఫారమ్ కమీషన్లు (30 శాతం), గతేడాది 20 శాతం పెరిగిన ఇంధన ధరలు కూడా డ్రైవర్ల నికర ఆదాయాన్ని తగ్గించాయి.

– ప్లాట్‌ఫారమ్ కంపెనీల ఏకపక్ష నిర్ణయాలతో 30 శాతం డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. ముందస్తు నోటీసు, గడువు ప్రక్రియ లేకుండా తొలగించడంతో ఆకస్మికంగా ఆదాయాన్ని కోల్పోతున్నారు.

### క్యాబ్ డ్రైవర్ల ఆర్థిక సమస్యలకు పరిష్కార మార్గాలు

– క్యాబ్ డ్రైవర్ల ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఆ సంస్థ పలు అంశాలను సూచించింది. వాటిని అమలు చేయడం వల్ల వారికి ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపింది.

– డ్రై రన్‌లు, ఎక్కువ కాలం పికప్‌లు, పనిలేకుండా ఉండే సమయం, రద్దు తదితర వాటికోసం పరిహారాన్ని అమలు చేయాలి. దీనివల్ల డ్రైవర్ల ఆదాయం దాదాపు 20 శాతం పెరుగుతుంది.

– స్టాండర్డ్ మీటర్, కమీషన్ విధానం అమలు చేయాలి. చార్జిలో కనీసం 80 శాతం డ్రైవర్‌కు అందేలా చూడాలి.

– ఒప్పందాలు సరళంగా ఉండాలి. వాటిని డ్రైవర్లకు అర్థమయ్యేలా స్థానిక భాషల్లో ఉండేలా చూడాలి.

– ఆరోగ్య బీమా, భద్రతా చర్యలను తప్పనిసరిగా తీసుకోవాలి.

– ఐడీ డీయాక్టివేషన్ వంటి చర్యలకు ముందు న్యాయమైన విచారణల కోసం ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

– పని గంటలను తగ్గించాలి. రోజుకు పది గంటలు మాత్రమే పని చేసేలా చూడాలి.

## ఇంకుడు గుంతలు నిర్మిద్దాం-భూగర్భ జలాలను పెంచుదాం

### సహాయ సంచాలకుడు జాల సత్య నారాయణ

**హైదరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి) :** మహానగర మంచి నీటి సరఫరా మరియు మురుగు నీటి పారుదల మండలి మరియు మమత ఎడ్యుకేషనల్ సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో ఎస్సార్ నగర్ డివిజన్ రోడ్డు నెంబరు-13 బిఆర్ ఐకాన్ అపార్ట్‌మెంట్ లో క్రొత్తగా నిర్మించు చున్నా ఇంకుడు.



గుంతాలను జల మండలి ప్రత్యేక అధికారి జాల సత్య నారయణ సందర్శించి మాట్లాడుతూ భూగర్భ జలాలు పెరగలంటే ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ఇప్పటికే నిర్మించు కొన్న వాటిని శుభ్రం చేసుకోవాలని జలమే జీవం-జలమే ప్రాణం అనే నినాదముతో ప్రతి ఒక్కరు తమ బాధ్యతను గుర్తించాలని హితవు చేసారు. తదనంతరం గాంధీ సంస్థల కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నీరు మన ప్రాథమిక హక్కు అని నీటిని సంరక్షించటం, నీటిని తక్కువగా వాడటం ద్వారా ఆదా చేయవచ్చు అని వాతవరణ మార్పులు, జనాభా పెరుగుదల లాంటి కారణాల వల్ల భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తే అవకాశం వుందని నీటి సమస్య రాకుండా ఉండాలంటే మన మంతా ఐక్యంగా వుండి నీటి ప్రాముఖ్యత విలువలపై-అవగాహన కల్పించి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుటకు కృషి చేయాలని పెలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటి ప్రతినిధులు కె.సుభాష్ చంద్ర, గణేష్, పవన్ శ్రీకాంత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటిని సంరక్షిద్దాం : జెల్లా సతీష్ పిలుపు

**హైదరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి) :** గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సమన్వయకర్త జే.సతిష్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం ఎస్ఆర్ నగర్ డివిజన్ లోని ఫిల్మ్ నగర్ లో ఇంకుడు గంతల ఇంటింటి సర్వే నిర్వహించారు. సమన్వయ కర్త జెల్లా సతీష్ కాలనీలోని ఇంటి యాజమానులకు ఇంకుడు గుంతల ప్రాముఖ్యత నిర్మాణము విలువలపై అవగాహన కల్పిస్తూ భవిషత్ లో నీటి ఎద్దడి లేకుండ ఉండాలంటే నీటి ట్యాంకర్లపై ఆధారపడకుండా ఉండాలంటే భూమిపై పడ్డ వర్షపు నీటి బిందువును ఒడిసి పట్టి ఇంకుడు గుంతల ద్వారా భూమి పొరలలోకి పోయేటట్లు చేయాలని, ఇది మనందరి గురుతర బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సమన్వయకర్తలు జెల్లా సతీష్ బి.గణేశ్ పవన్, రఘురాం, మనోజ్, కళ్యాణ్, బి.శ్రీకాంత్ సంతోష్ మొదలగు వారు పాల్గొన్నారు.



# ఉజ్జయిని మహంకాళి బోనాలకు భారీగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

మహిళ భద్రత కోసం షీ టీంలు ఏర్పాటు చేశామని తెలిపారు.భక్తుల దర్శనానికి ఆరు క్యూ లైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని లైన్లలో ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో రెండు ప్రత్యేక లైన్స్ బోనాలతో వచ్చే వారికి ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన సామాన్య భక్తుల దర్శనం కోసం క్యూ లైన్ ఏర్పాటు చేశాము. మరో రెండు లైన్లు దేవాలయం పాసులు జారీ చేసిన వారికి ఏర్పాటు చేశాం. అమ్మవారికి బోనం సమర్పించేందుకు వచ్చే వారికి ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశాము. బోనం ఎత్తుకొని వచ్చే వారితో పాటు ఐదుగురికి అనుమతి ఉంటుంది. ప్రసాదం కౌంటర్లు కూడా ఈసారి ఎక్కువ గా ఏర్పాటు చేశాము. ఎగ్జిట్ పాయింట్ దగ్గర ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేశాము. బోనాలకు వచ్చే వారు పోలీసులకు సహకరించాలి. గతేడాదితో పోల్చుకుంటే.. ఈసారి ఎక్కువ మంది వస్తారని అంచనా వేస్తున్నాము. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు డీసీపీ. భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.10 నుంచి 15 లక్షలు మంది వస్తారని అంచనా. శివ శక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాము. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి. వాళ్లు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం 1:30నుండి 4 గంటల మధ్య వారు రావాలి. శివ శక్తులు, బోగినిలు బాటా నుంచి రావాలి.. జంక్షన్ నుంచి నేరుగా టెంపుల్ లోకి రావొచ్చు. ఒక్కో శివ శక్తులకు బోగినిలకుతో పాటు ఐదుగురికి అనుమతి ఉంటుంది. వారితో గుంపులు గుంపులుగా వస్తారు కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్నామని అననారు. ఈసారి స్దానికుల అభిప్రాయాన్ని పలుమార్లు తీసుకున్న తర్వాతే ఏర్పాట్లు చేశాము. రెండు రోజుల పాటు మా బందోబస్తు ఉంటుంది. ఫలహారం బండ్ల కోసం ఈసారి రిజిస్ట్రేషన్ల పక్రియ పెట్టామని డీసీపీ రష్మి పెరుమాళ్ చెప్పారు.

## ఎన్నికల సందర్భంగా రుణమాఫీ పై ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ విధానం డాక్టర్ పి సంజీవరెడ్డి

**కల్హేర్ 19 జూలై (ప్రజా జ్యోతి)**

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానం అని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం కల్హేర్లో లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ నెరవేర్చడంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి రైతు రుణ విముక్తి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు రాష్ట్రంలోని ఏ అన్నదాత కూడా దిగులు లేకుండా రుణముక్తి చేయాలని తపన కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని గతంలో దివంగ నేత రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ రైతుల ఆవేదన అర్థం చేసుకున్న నాయకుడని కొనియాడారు అలాగే రైతులు సరియైన వర్షాలు పడకపోవడం వలన దిగులు చెందకుండా ఆరుతడి పంటలను వేసుకొని హార్టికల్చర్ డిప్ ఇరిగేషన్ వంటి పద్ధతులను పాటించాలని ఆయన సూచనలు చేశారు గత ప్రభుత్వ హయాంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎలాంటి పనులు చేసిన ఘనత ఏదీ లేదన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు అగ్రికల్చర్ ఏవో శాంతి కుమారి సతీష్ కుమార్ కృష్ణ వేణి స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశం గారు అధికారులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు



# విధ్యార్థులకు నోట్ బుక్‌లు అందజేత



**దోమ జూలై 19 (ప్రజా జ్యోతి) :** సౌదీ అరేబియా యూనివర్సిటీ ప్రొపెసర్ హైదరాబాద్ వాసి డాక్టర్ శ్రీదేవి భర్త సురేష్ ప్రైమరీ స్కూల్ బుద్లాపూర్ ,బ్రహ్మణ్పల్లి పాఠశాలలో ని విద్యార్థులందరికి నోట్ బుక్స్, పెన్ను లు, బిస్కెట్ లు డోనేట్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ ఎంఈఓ హరిచందర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..మా మండలం లో ఉన్న చాలా ఊర్ల పాఠశాలలో చాలా పేద విద్యార్థులు ఉంటారు. వారికి నోట్ బుక్స్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా చాలా స్కూల్ ల లో పేద విద్యార్థులు ఉంటారు వారికి కూడా ఇస్తే బాగుంటుందని భవిష్యత్ లో ఇంకా అనేక మంది పేద విద్యార్థులకు మీరు సేవ చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్ యం లాల్య నాయక్ ,జిల్లా జెఏసి నాయకుడు ముకుంద నాగేశ్వర్, రాములు, పాఠశాల హెచ్ యం వెంకట్ రెడ్డి , లక్ష్మణ్, బుద్లాపూర్ మాజీ సర్పంచ్ మధావులు,పాండు నాయక్, సిఆర్పీ రెడ్యానాయక్, శ్రీశైలం, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

– విద్యుత్ ఏడిఈ సత్యనారాయణ రెడ్డి




**వికారాబాద్ ప్రతినిధి, జూలై 19(ప్రజా జ్యోతి):** నేడు ధారూర్ మండల పరిధిలోని మున్నూరు సోమారం సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని వికారాబాద్ ఏ డి ఈ సత్యనారాయణ రెడ్డి, ధారూర్ విద్యుత్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి మున్నూరు సోమారం సబ్ స్టేషన్ పరిధిలోని ఎబ్బనూరు, కేరెల్లి, బాచారం, మున్నూరు సోమారం, కాచారం, జైదుపల్లి, గోదంగూడా, కొండాపూర్ గ్రామాలలో శనివారం ఉదయం 10:00 నుండి, మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని ప్రకటనలో కోరారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 19(ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం వికారాబాద్ మండలంలోని గోధుమగూడ, జైదుపల్లి గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించిన పనులను, అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, ఎంపీడీఓ వినయ్ కుమార్, ఎంపీవో నాగరాజు, మండల విద్యాధికారి, ఏపీఎం, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల సమస్యలను పరిష్కరించండి

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకుల పిలుపు మేరకు పెద్ద శంకరంపేట ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు భవాని అంజయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట తాసిల్దార్ గ్రేసీ బాయి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజులు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని అన్నారు.. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో జీవో నెంబర్ 15 ద్వారా ముదిరాజులను బిసి డి నుంచి గ్రూప్ ఏ లోకి మార్చారని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ నేటికి అమలు కాకపోవడం తో ఉద్యోగ నియామకాలలో ముదిరాజ్ యువత తీవ్రంగా నష్టపోతుందన్నారు.. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పల్లెబోయిన పున్నయ్య ముదిరాజ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముదిరాలను బీసీ డీ నుండి బీసీ. ఎ లకు మారుస్తామని చేర్చడంతో గంపడంత ఆశతో ముదిరాజులు ఉన్నారని ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ముదిరాజుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ బాధ్యులు గాండ్ల సంగమేశ్వర్, బండల శ్రావణ్ కుమార్, నిదున రాములు, గాండ్ల సాయిలు, బండరి కిషన్, పల్లెబోయిన మాణిక్యం, చిమ్మ కిషన్, చిమ్మ వినోద్ తదితరులు పాల్గొన్నారు..



# రైతుల రుణమాఫీతో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోంది

– రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గుర్నాథ్ రెడ్డి





**కొడంగల్ జులై 19 ప్రజా జ్యోతి న్యూస్ ::** రైతులను ఆదుకునేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేశారని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి అన్నారు, కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, టపాసులు పేలుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేయడంతో ఒకరినొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష రూపాయల లోపు ఉన్నవారికి రుణమాఫీ అయిందని, రెండు లక్షల వరకు ఉన్న వారికి త్వరలోనే రుణమాఫీ అవుతుందన్నారు. రైతుల రుణమాఫీ తో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని రాబోయే రోజులలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని మహిళలు సంతోషంతో ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకుంటున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే మెడికల్ కళాశాల, కోస్గి లో ఇంజనీరింగ్ కళాశాలలు ఇచ్చారన్నారు. ఈ ప్రాంతంలో కొంతమంది పేదరికంతో చదవలేని వారికి గురుకులాలలో సీట్లు కేటాయిస్తున్నారన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొడంగల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిపించడంతో రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉన్నార న్నారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ఈ ప్రాంత ప్రజలు సహకరించాలన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికలలో నా కులం, నీ కులమని ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను ఓడిస్తే రేవంత్ రెడ్డికి అపకీర్తి వస్తుందన్నారు, రేవంత్ సర్కారుకు ఈ ప్రాంతం నుండి ఎక్కువ మద్దతు ఇస్తే మరింత ఉత్సాహంతో ఈ ప్రాంత అభివృద్ధికీ కృషి చేస్తారన్నారు. 36వేల కోట్ల తో రుణమాఫీ చేయడం గొప్ప విషయం అన్నారు, రైతులు కష్టపడి పంటలు పండించి సుఖంగా ఉండాలన్నారు, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులు వ్యవసాయం చేస్తే నష్టం వస్తుందని భయపడవలసిన అవసరం లేదన్నారు. నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచి పేరు తీసుకురావాలన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఏనుగుల భాస్కర్. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మునీర్.మాజీ సర్పంచులు సయ్యద్ అంజాద్. పకీరప్ప.సాయిలు పి ఎస్ సి ఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా , కౌన్సిలర్ శంకర్ నాయక్. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నయుం. మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం. గౌసన్.వినోద్ అచ్చు గట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

– రైతులకు సంబంధించిన అన్ని రకాల రుణాలని షరతులు విధించకుండా రుణమాఫీ చేయాలి

– రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్

**కొడంగల్ జులై 19 ప్రజా జ్యోతి న్యూస్ ::** రుణమాఫీ తో రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పదేండ్లుగా రైతు మెడపై వేలాడుతున్న రుణ కత్తిని తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం రాష్ట్ర ఆర్థిక సంక్షోభంలోనూ సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం చాలా శుభపరిణామమని ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నుముక లాంటి వాడు అని ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు దృఢ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ విముక్తిని కలుగజేయడానికి రైతు రుణమాఫీ చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయం అని దీంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వంగా రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయినా రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ తన నిబద్ధతను చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం అభినందనీయమన్నారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్ ను దేశం అనుసరించేలా ఉండాలనే సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన విధానం గొప్పదని తెలుపుతూనే రైతులకు రెండు లక్షల రుణమాఫీని ఎటువంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వర్తించేటట్లు ప్రభుత్వం రేషన్ కార్డు తదితర వాటిని రైతు రుణమాఫీకి వర్తించకుండా 2018 వరకు అనే కాకుండా ఈ సంవత్సరం దాకా కూడా తీసుకున్న రుణాల తో పాటు రైతులకు సంబంధించిన అన్ని రకాల రుణాలను షరతులు విధించకుండా ఏకకాలంలో మాఫీ చేసి రుణ విముక్తులను గావించాలని ప్రభుత్వాన్ని కోరారు.



### చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ఘనంగాసన్మానించిన

## జీవన్గి రెడ్డి ఘనపూర్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు





**బషీరాబాద్ జూలై 19 ప్రజా జ్యోతి** చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పౌర సన్మానం కు ఏర్పాటుచేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, తాండూర్ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, ఆధ్వర్యంలో శుక్రవారం రోజు తాండూర్ తులసి గార్డెన్ లో ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందినబిజెపి పార్టీ సీనియర్ నాయకులు శ్యాంకూర్ మల్లప్ప, కయ్యం వెంకటరెడ్డి, న్యాదిరిగాశ్రీనివాస్, బాకారపు రవి,చింటూ, యువకులు కలిసి ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి, ఈ సందర్భంలో నవాంధ్గి రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ ట్రైన్లు ఆపాలని వినతి పత్రం అందించడం జరిగింది, ఇట్టి విషయంపై అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు డి శ్రీనివాస్, అశోక్ ముదిరాజ్,మంగలి గోవింద్,నాయి కోటి మనికప్ప,ఈడిగి శివకుమార్, మహేందర్ ముదిరాజ్,అశోక్ ముదిరాజ్, ఘనంగా శాలువా పూలమాలతో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంలో ఎంపీ మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గం నుంచి ప్రతి గ్రామం నుంచి బిజెపికి మంచి మెజారిటీ ఇచ్చిన ప్రతి కార్యకర్తకు స్థానిక ఎలక్షన్లో మంచిసముచిత స్థానం కల్పిస్తామని, వచ్చిన సీనియర్ కార్యకర్తలకు యువకులకు పలకరింపుతో అందర్నీ సంతోష వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మంతటి హనుమంత్ రెడ్డి వివిధ గ్రామాల నుండి వచ్చిన బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ తిరుమలాపూర్ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి గృహ సందర్శన చేసి రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని తల్లిదండ్రులకు తెలియజేస్తూ అంగన్వాడి విద్య ఎలా ఉంటుంది దాని వలన పిల్లలలో ఎలాంటి అభివృద్ధి జరుగుతాయో వివరించడం జరిగింది. తమ పిల్లలని అంగన్వాడి సెంటర్ లో చేర్పించాలని కోరారు. అనంతరం ప్రైవేట్ స్కూల్ వద్దు ప్రభుత్వ స్కూల్ ముద్దు అంటూ కిశోర బాలబాలికల తమ తమ బాల్య వయసు అంగన్వాడి కేంద్రాలలో అక్షరాలు నేర్చుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ టీ,స్వరూప, తిరుమలాపూర్ సెంటర్ నెంబర్ 263 మరియు అంగన్వాడి పిల్లల వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశంలోనే ఉత్తమ కలెక్టర్‌గా రాహుల్ రాజ్

### ఢిల్లీలో మెమోంట్ అందుకున్న జిల్లా కలెక్టర్





**మెదక్ జూలై -19** భారతదేశంలోనే ఉత్తమ కలెక్టర్ గా అంతకుముందు ప్రధానమంత్రి అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఢిల్లీలో మరొక అవకాశం తో పరిపాలన సంస్కరణలు ప్రజా ఫిర్యాదుల విభాగం ద్వారా భారతీయ పాలనా మరియు ప్రజా విధానం అంశంపై బంగ్లాదేశ్ డిప్యూటీ కమిషనర్స్, జిల్లా కలెక్టర్లకు శిక్షణ ఇచ్చినమెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, భారత కేంద్ర మంత్రిత్వ శాఖ పరిధిలోని పరిపాలన సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం భారతీయ పాలనా మరియు ప్రజా విధానం అనే అంశంపై బంగ్లాదేశ్ దేశానికి చెందిన డిప్యూటీ కమిషనర్స్ తో పాటు ఆయా జిల్లాల కలెక్టర్లకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ సుపరిపాలన పై చేపట్టిన చర్యలు గురించి పూర్తిస్థాయిలో వివరించారు. దీంతో పాటు గతంలో ఆసిఫాబాద్ కలెక్టర్గా పని చేసిన సమయంలో ఇన్నోవేటర్ ప్రోగ్రాంలో భాగంగా వాటి గుర్తింపుగా వచ్చిన ప్రధానమంత్రి అవార్డుకు సంబంధించిన వివరాలు కలెక్టర్లకు ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. అలాగే ప్రస్తుతం దేశంలో సుపరిపాలన పై చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలను పవర్ పాయింట్ ద్వారా అందరికీ తెలియజేశారు. దీనికి సంబంధించి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సుపరిపాలన పై అవగాహన కల్పించడం పట్ల ఆయన్ను ఆయా శాఖల ఉన్నతాధికారులు ఇతర దేశస్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు రాహుల్ రాజ్ ను అభినందించారు. ఈ సందర్భంగా సుపరిపాలన అనే అంశంపై శిక్షణ ఇచ్చిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను అభినందిస్తూ మెమొంటో అందించారు.

## రుణమాఫీ కాదు రైతు భరోసా మాఫీ

- రైతు భరోసాను ఎగ్గొట్టేందుకే కాంగ్రెస్ కుట్ర
- ట్రిపుల్ ఆర్ వద్దంటూ దీక్ష చేపట్టిన రైతులు
- రైతులను పట్టించుకోకుండా కాంగ్రెస్ సంబరాలు
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**నర్సాపూర్ జులై 19 (ప్రజాజ్యోతి)** ఇది రుణమాఫీ కాదు రైతు భరోసా మాఫీ అని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వ్యాఖ్యణించారు . శుక్రవారం నర్సాపూర్ కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే రుణమాఫీ చేసామని రైతు సంబరాలు జరుపుకున్నారు. కానీ నిజానికి దాంట్లో రైతులు కరువైపోయి అది కాంగ్రెస్ సమావేశం లాగా మారిందని ఆరోపించారు . ఇది రైతు రుణమాఫీ కాదు రైతు భరోసా మాఫిని ఎగగొట్టే కార్యక్రమం అని విమర్శించారు. రుణమాఫీ చేశామంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు . వైయస్ రాజశేఖర్ రెడ్డి అందరి సమక్షంలో ఏకకాలంలో లక్ష రూపాయలు మాఫీ చేశారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక,గోల్డ్ లోన్స్, మరియు ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీల లోన్స్ అన్నింటిని ఏకకాలంలో మాఫీ చేసిన చరిత్ర రాజశేఖర్ రెడ్డి దేనన్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ జరగలేదంటూ మాట్లాడుతున్న కల్లుండి కనిపించని కాంగ్రెస్ నాయకులను గుడ్డివారీగా భావిస్తున్నామన్నారు. గత పది సంవత్సరాలలో రైతులకు రుణమాఫీ కేవలం కేసీఆర్ నాయకత్వంలోనే జరిగిందన్నారు. ఎన్నికల ముందు మరి కొంతమంది రైతులకు రుణమాఫీ చేసేందుకు డబ్బులు సిద్ధం చేసుకున్న సమయానికి ఎలక్షన్ కమిషన్ కి నోటిఫికేషన్ తర్వాత టిఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చేస్తున్నారని అడ్డుపడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే నన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా రైతు రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఒకసారి రైతులను అడిగితే వారి కష్టాలు సంబరాలు జరుపుకుంటు న్నటువంటి కాంగ్రెస్ నాయకులకు తెలుస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణమాఫీ తో పాటు, రైతు సాగుకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఆర్ కొండపోచమ్మ రిజర్వాయర్కు రైతుల భూములు ఇవ్వమంటూ చౌరస్తాలో దీక్ష చేపట్టిన రైతులను మరిచి కాంగ్రెస్ పార్టీ నాయకులు రుణమాఫీ చేశామంటూ సంబరాలు జరుపుకోవడం విడ్డురంగా ఉందన్నారు . అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ప్రోటోకాల్ పాటించకుండా కార్యక్రమాలకు ఆహ్వానించి అవమానపరచే కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు డిపిఓ కి తెలియపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీంఉద్దీన్, సత్యం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**మెదక్ ప్రజాజ్యోతి :**మెదక్ జిల్లా ఎస్పీ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉదయ్ కుమార్ రెడ్డి ని శు క్రవారం మెదక్ జర్నలిస్టులు జిల్లా పోలీస్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు .మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు జిల్లా ఎస్పీ ని కలిసి సత్కరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయాలనీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమం లో మెదక్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా చారి, సలహాదారు సురేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రియాజ్ సీనియర్ జర్నలిస్టులు ఫారుక్,నాగరాజు నీలం,నాగరాజు శర్మ,లక్ష్మి నారాయణ, ఖయ్యూమ్, రహమద్ నాయకులు రామకృష్ణ,భువన్, శ్రీనివాస్, అంజగౌడ్, రఘు, గిరి, సర్దార్, పస్సీ,భువన్, రాఘవులు, గంగారాంగౌడ్,యూసుఫ్,కృషమూర్తి, శేఖర్,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాజ్యోతి, సిద్దిపేట, కొండపాక/కుకునూరుపల్లి :** రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా కుకునూరుపల్లి మండలం కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కోఆపరేటివ్ డైరెక్టర్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేశం, మాజీ సర్పంచులు నరేందర్, కందూరి ఐలయ్యతో పాటు రెడ్డమైన రవీందర్, రవి, సత్యం గౌడ్, చంద్రం, కనకయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, బిసి వసతి గృహల్లో పని చేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు చెల్లించాలి



సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి: ప్రభుత్వ ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఏడు నెలలుగా జీతాలు పొందక అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఇంటి అద్దెలు చెల్లించడం కూడా భారంగా మారిందని, పీఎఫ్ డబ్బులు సైతం జమచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. కలెక్టర్ కార్యాలయం కు వచ్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ని చూసి కలసి తమ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ సర్కారుకు ఈ చిరు ఉద్యోగుల వెతలు కనిపించడం లేదా? తక్షణమే ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలకు పరిష్కారం చూపాలని, 7నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సిపిఐ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

– స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

– సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి





హుస్నాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా పనిచేస్తు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి కంచుకోట అయినటువంటి హుస్నాబాద్ లో ఎప్పటి లాగే పార్టీ నిర్మాణం కోసం, బలోపేతం కోసం ప్రతి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సిపిఐ నాయకత్వం కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ పక్షనేత చాడ వెంకటరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం హుస్నాబాద్ లోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ లో జరిగిన సిపిఐ హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంకు ఆయన హాజరై కార్యకర్తలను ఉద్దేశించి చాడ వెంకటరెడ్డి ప్రసంగించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి వరకు హుస్నాబాద్ ప్రాంతంలో సిపిఐ అనేక పోరాటాలు, త్యాగాలు చేసిన చరిత్ర ఉందని అన్నారు. ఘన చరిత్ర కలిగిన సిపిఐ నిర్మాణం బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినతుల ద్వారా కానీ ఉద్యమాల ద్వారా సమస్యను పరిష్కరించడానికి ముందు ఉండాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ పార్టీ నాయకత్వం వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పిటిసిలుగా పోటీ చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనితీరుపై ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని వ్యతిరేక విధానాలు అవలంబించే ప్రభుత్వాలపై పోరాటాలకు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ, యెడల వనేష్, అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, కొయ్యడ కొమురయ్య, గూడ పద్మ, ఏగ్గోజు సుదర్శన్ చారి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, సిపిఐ నాయకులు అయిలేని మల్లారెడ్డి, పొదిల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆధ్వర్యంలో "సఫాయి అప్నా బీమారి భగావో"



హుస్నాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని 2వ వార్డ్ అంగన్వాడి స్కూల్ లో సఫాయి అప్నా బీమారి భగావో అనే కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న హాజరు కావడం జరిగింది. అనంతరం అంగన్వాడి స్కూల్ లో ఉన్న గడ్డిని తొలగించడం, స్ప్రే చేయించడం, టైర్లలో ఉన్న నీటిని తొలగించడం, తొలగించిన చెత్తను ట్రాక్టర్ లో డంపింగ్ యార్డ్ కు తరలించడం లాంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అంగన్వాడి స్కూల్ లలో నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించాలన్నారు. దోమలు పెరగకుండా నిల్వ ఉన్న వాటర్ ను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, వ్యక్తిగత శుభ్రత చాల ముఖ్యమని, పిల్లలందరూ చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అయిలేని అనిత రెడ్డి, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ బోజు రమాదేవి రవి, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేరళ స్కూల్ విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర పర్యటన

– విత్తన బంతులు పంపిణీ







హుస్నాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి): పట్టణంలోని స్థానిక కేరళ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ హుస్నాబాద్ కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం వ్యవసాయ క్షేత్రం పర్యటనలో భాగంగా వ్యవసాయం ఎలా చేస్తారో వ్యవసాయదారున్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు అందరూ వ్యవసాయ క్షేత్రాన్ని పర్యటించి పొలంలోకి దిగి నాటు ఎలా వేస్తారో నేర్చుకున్నారు. అదేవిధంగా వ్యవసాయదారుడు సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, మొక్కజొన్న, కంది పంట గురించి వ్యవసాయదారిని అడిగి తెలుసుకున్నారన్నారు. అదే విధంగా నాలుగు రోజుల క్రితం తయారుచేసిన 2000 విత్తన బంతులను కాళీ ప్రదేశంలో వెదజల్లడం జరిగింది. దీనిని సీడ్ బాంబింగ్ అంటారు. ఈ సీడ్ బాంబింగ్ ద్వారా మట్టిని తీసుకొని దాని లోపల వేప, సీతాఫలం చింత, గానుగ, పూల మొక్కల పండ్ల మొక్కల విత్తనాలను పొందుపరిచి కాలి ప్రదేశంలో వెదజల్లడం జరుగుతుంది. ఈ విధంగా చల్లిన విత్తన బంతులు వర్షాలు పడినప్పుడు మొలకెత్తి చెట్లగా ఎదుగుతాయి. ఈ సీడ్ బాంబింగ్ ద్వారా పక్షులు, కీటకాలు గాని ఆ విత్తనాలను తినడం జరగదు. కావున సీడ్ బాంబింగ్ ద్వారా చెట్లను పెంచడం అనేది చాలా మంచి పద్ధతిగా పేర్కొనవచ్చు. ఈ విధంగా విద్యార్థిని, విద్యార్థులకు రోజూ క్లాస్ రూమ్ లోనే పాఠాలు బోధించడం కాకుండా క్షేత్రస్థాయికి పిల్లలను తీసుకెళ్లి వ్యవసాయ క్షేత్రమును పరిశీలింప చేయడం ద్వారా పిల్లలకి వ్యవసాయం పై అవగాహన పెంపొందించవచ్చని, సీడ్ బాంబింగ్ ద్వారా చెట్లను ఎలా పెంచాలో కూడా తెలియజేయడం జరుగుతుంది అన్నారు. చెట్లు నరకడం ద్వారా పర్యావరణ కాలుష్యం జరిగి మనం అనేక రకాల జబ్బులకు గురవుతున్నాం. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి ఈ విద్యార్థిని విద్యార్థులతో మనము చెట్లను పెంచడం ఏ విధంగా ఈ విద్యార్థి దశ నుండే మనము చూపించినట్టయితే మనకు పర్యావరణ కాలుష్యం జరగకుండా మన పర్యావరణ సమతల్యతను కలిగి ఉండి మనం ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లె శైలేంద్ర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ రక్షణ చట్టాలు సైబర్ నేరాలపై అవగాహన

– తొగుట సిఐ షేక్ లతీఫ్





రాయపోల్ జులై 19 (ప్రజాజ్యోతి) బాలికలు మహిళలు రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం అనాజిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి సైబర్ నేరాలు నూతన చట్టాల గురించి ర్యాగింగ్ ఇవి టీజింగ్ చట్టాలపై విద్యార్థులకు బాలికలు, మహిళల రక్షణకు చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, తదితర అంశాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ లతీఫ్ మాట్లాడుతూ బాలికలు మహిళలు అపరిచిత వ్యక్తులను నమ్మవద్దన్నారు. మహిళలు, బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. షీటీమ్ యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధులు, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు వాటి పరిణామాలు, ఈవ్ టీజింగ్,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాల గురించి వివరించడం జరిగిందన్నారు. సోషల్ మీడియా యొక్క పరిణామాలు, సైబర్ సెక్యూరిటీ,మైనర్ డ్రైవింగ్,డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల, పిల్లల రక్షణకు ఉన్న చట్టాల పట్ల అవగాహన కల్పించామన్నారు. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి తెలియజేశాం. మహిళలు గృహహింస, వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే అంశాల గురించి మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు లక్ష్యం,అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల పట్ల వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ ఐ కృష్ణంరాజు, షీ టీం బృందం శ్రీరాములు ,హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి ,మహిళా కానిస్టేబుల్ శ్యామల, అనాజిపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరీ నిర్మల కుమారి , పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావుని విమర్శించే నైతిక హక్కు నర్సారెడ్డికి లేదు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** దమ్మకపల్లి గ్రామానికి చెందిన నిరుపేద రైతు బండి కిష్టయ్య ఆత్మహత్యాయత్నానికి కారణమైన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి గురువారం దొడ్డిదారిన ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, రైతు బంధు సమితి మాజీ కోఆర్డినేటర్ రాగల దుర్గయ్య, మాజీ ఎంపీపీ బైరెడ్డి రాధా కిషన్ రెడ్డిలు అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని ఉమ్మడి కొండపాక మండల జర్నలిస్టుల సంఘం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గురువారం కిష్టయ్య ఉన్న హాస్పిటల్ కి వెళ్లినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు గెట్టు పంచాయతీ అని అంటున్నారనీ, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ఇద్దరు రైతుల మధ్యలో జరిగిన పంచాయతీలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసుపత్రికి వెళ్లి బండి కిష్టయ్య ఆయన భార్య కనకవ్వలను కలిసి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి వల్ల ఆత్మహత్యయత్నం చేసుకున్నట్లు ఎవరితో అనకూడదని చెప్పి వారిని బతిమిలాడి లక్ష రూపాయలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నిరుపేద రైతు బండి కిష్టయ్య పురుగుల మందు తాగిన తర్వాత పత్రికా ముఖంగా, వీడియోలో చెప్పిన మాటలు వల్లే నర్సారెడ్డి ప్రమేయం ఉందని తెలిసిందన్నారు. విషయం తెలిసిన వెంటనే పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావుకి నర్సారెడ్డి ప్రమేయం వల్ల ఇదంతా జరిగిందని కిష్టయ్యతో పాటు ఆయన భార్య కనుకవ్వ చెప్పడంతో వెంటనే హరీష్ రావు సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరికి ఫోన్ చేసి కిష్టయ్య కుటుంబానికి న్యాయం చేసి, బాధ్యులకు శిక్ష పడేలా చేయాలని కోరడం జరిగిందన్నారు. నర్సారెడ్డి ఇప్పటికైనా చేసిన తప్పు ఒప్పుకొవాలని, బండి కిష్టయ్య ప్రాణానికి ఏదైనా హాని జరిగితే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రైతు కిష్టయ్య కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పై ముఖ్యమంత్రి రేవంత్ చర్యలు తీసుకొని, ఆయన కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కాసపురం సంజీవరెడ్డి, ముత్యాల కనకయ్య, ఏమల్ల రాజిరెడ్డి, చిట్కుల సురేందర్ రెడ్డి, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ కరుణాకర్ రెడ్డి, నాయకులు జిర్ర రాజు, గొట్టే ఐలయ్య, రాముల యాదగిరి, సున్నం భాస్కర్, గిరాయిపల్లి నరసింహారెడ్డి, పెరుగు అంజయ్య, మిద్దె శంబయ్య, మేకల మల్లేశం, కోడెల మల్లేశం, నీల వెంకటేశం, ఆరె రాజు ముదిరాజ్, అర్జున పట్ల కనకయ్య, రమేష్ ముదిరాజ్, దొమ్మాట చంద్రశేఖర్, చిక్కుడు భాను, పల్లె బాబు తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండపాక ఫిషరీస్‌కు జాతీయ స్థాయి గుర్తింపు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి మత్స్య శిఖరాగ్ర సమావేశంలో సిద్దిపేట జిల్లాలో మత్స్యకారులకు సేవలందించడమే లక్ష్యంగా ప్రకృతి పర్యావరణ సంస్థ నేతృత్వంలో ఏర్పాటైన కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ పనితీరును కేంద్ర మత్స్య మంత్రిత్వ శాఖ ప్రశంసించింది. 500 మంది ముదిరాజ్ మత్స్యకారుల భాగస్వామ్యంతో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ప్రయోజనాలను పొందేలా కృషి చేస్తున్న కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈఓ నారదాసు ఈశ్వర్ తో పాటు పాలకవర్గాన్ని తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ ప్రియాంక అభినందించారు. జాతీయ స్థాయి శిఖరాగ్ర సమావేశంలో సంఘం తరుపున డైరెక్టర్ తిరుపతి రాజు పాల్గొన్న సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ మత్స్య శాఖ కార్యాలయంలో కమిషనర్ ప్రియాంక చేతుల మీదుగా తిరుపతి రాజు సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ మేరకు ప్రకృతి పర్యావరణ సంస్థ నేతృత్వంలో మత్స్యకార రైతులకు అందిస్తున్న సేవల్ని కమిషనర్ కొనియాడారు. కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ రాబోయే రోజుల్లో ప్రగతి సాధించేలా మత్స్య సంపద పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు.

# శాకాంబరిగా రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం

**మల్కాజిగిరి, జూలై 19, (ప్రజాజ్యోతి):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీలో గల రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారు శుక్రవారం శాకంబరీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ ప్రధాన అర్చకులు పాతూరి సత్యభాస్కర్ అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. కాలనీ వాసులు,భక్తులు అమ్మ వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ముందస్తుగానే దేవాలయ కమిటీ తగిన చర్యలు తీసుకుంది. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు నరసింహా రెడ్డి, కరణం గోపి, దుర్గాప్రసాద్, వీరస్వామి, కృష్ణ, సురేష్, హనుమంత్ రెడ్డి, సుజాత, కళావతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.




# ఆగస్టు 15లోపు రైతులకు రెండు లక్షల రుణాలను మాఫీ చేస్తాం

### - మాజీ పీసీసీ అధ్యక్షులు వి హనుమంతరావు



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15లోగా రైతులందరికీ రెండు లక్షల రుణాలను మాఫీ చేస్తామన్నారు. మాజీ సిఎం ప్రగతి భవన్ కట్టించి పేదవాళ్లను రానివ్వలేదు. అని విమర్శించారు. కేసీఆర్ దళిత సీఎం అని చెప్పి దళితులను మోసం చేస్తే, కాంగ్రెస్ పార్టీ బట్టి విక్రమార్కను డిప్యూటీ సీఎం చేసి వారి ఆత్మ గౌరవాన్ని పెంచామన్నారు. త్వరలోనే 6 గ్యారంటీలను అమలు చేస్తాం అన్నారు . ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోకపోవడం వల్లే కొంతమంది రైతులకు మాఫీ కాలేదు. అన్నారు కార్యకర్తలు మాఫీ కానీ అర్హులైన రైతులను గుర్తించి వారికి మాఫీ అయ్యేలా చూడాలి. అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిం ముద్దీన్ , యూత్ కాంగ్రెస్ నాయకులు పూజల గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - రాజగోపాల్ పేట ఎస్ఐ భాస్కర్ రెడ్డి




**నంగునూరు ప్రజాజ్యోతి :** వాట్సప్ ద్వారా లేదా మెసేజ్ ద్వారా వచ్చే లింకులను ఓపేన్ చేసి సైబర్ నేరస్థుల చేతిలో మోస పోవద్దని రాజగోపాల్ పేట ఎస్ఐ భాస్కర్ రెడ్డి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించడంతో సైబర్ నేరస్తులు వారి చేతి వాటం చూపిస్తున్నారన్నారు. ఏదో బ్యాంకు పేరిట వాట్సాప్లో బ్యాంకు పేరు మరియ లోగో తో లింకు పంపించి మోసానికి పాల్పడుతున్నారని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ లింకు నొక్కడం వల్ల గూగుల్ ద్వారా ఫోన్ లో యాప్ ఇన్స్టాల్ అవుతూ ఫోన్ లో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ లింకు వెళ్ళి ఆన్లైన్ లో మన ప్రతి అకౌంట్ వివరాలు సైబర్ నేరస్థుల చేతి లోకి వెళ్ళిపోతాయన్నారు. మరు క్షణంలో మన అకౌంట్ లో ఉన్న రూపా యలను వారు దోచేస్తున్నారు. కావున ఎట్టి పరిస్థితుల్లో ఆ లింకు ఓపేన్ చేసి డబ్బులు పోగొట్టుకోవద్దని ఎస్ఐ సూచించారు. ఒకవేళ కోల్పోయినట్లైతే వెంటనే 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు

# పిడిఎస్ బియ్యం స్వాధీనం



**రాయపోల్ జూలై 19 ప్రజా జ్యోతి** ప్రభుత్వం పేద ప్రజలకు తినడానికి రేషన్ బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తే కొంతమంది అక్రమార్కులు వ్యాపారంగా మారుస్తూ విక్రయిస్తున్నారని రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాయపోల్ పోలీసులు కలిసి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారుజామున నమ్మదగిన సమాచారం మేరకు %ఖూ 07 ఖజీ% 9783 అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా ఆటోడ్రైవరు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన మాలోత్ భాస్కర్ చుట్టుపక్కల గ్రామాలలో రూ.15 కిలో చొప్పున కొనుగోలు చేసి చేగుంట, తూప్రాన్ ప్రాంతాలలో కోళ్ల ఫారాలలో అధిక ధరలకు విక్రయించడం జరుగుతుందన్నారు. భాస్కర్ వాహనం నుంచి 18.75 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పేద ప్రజల గురించి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది వారి స్వార్థం స్వలాభం గురించి ప్రజల దగ్గర తక్కువ రేటుకు కొనుగోలు చేసుకుని ఎక్కువ రేటుకు వ్యాపారస్తులకు డబ్బులు సంపాదిస్తున్నారని, అలాంటి వారిపై జిల్లాలో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా పిడిఎస్ రేషన్ బియ్యం విక్రయించడం %జుజ% 1955 చట్టం సెక్షన్ 7 ప్రకారం నేరం అన్నారు. కాబట్టి మాలోత్ భాస్కర్ పై 6 (%ూ%) కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం కొనుగోలు చేసిన, ఇతరులు అమ్మిన, అక్రమంగా రవాణా చేసిన, పేద ప్రజల పొట్టకొట్టి అక్రమ వ్యాపారం చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్న సమాచారం ఉంటే డయల్ 100, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ హెడ్ కానిస్టేబుల్ కనకయ్య, పోలీస్ సిబ్బంది, టాస్క్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోకండి..!

– కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**వనపర్తి, జులై 19 (ప్రజా జ్యోతి):** కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల మంజూరి కోసం దళారులను నమ్మి మోసపోకూడదని ఎక్కడ ఎలాంటి పైరవీ లేకుండా నేరుగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం వనపర్తి పట్టణం, వనపర్తి మండలంలోని షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. వనపర్తి పట్టణానికి సంబంధించి 119 సీఎంఆర్ఎఫ్, వనపర్తి మండలానికి సంబంధించి 69 సిఎంఆర్ఎఫ్, 38 కళ్యాణ లక్ష్మీ షాదీ, ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అవినీతి రహిత పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. గత పాలకుల లాగా షాది ముబారక్ కళ్యాణ్ లక్ష్మి చెక్కుల కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఇంటి వద్దకే చెక్కులను తీసుకు వచ్చి అందజేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ పుట్టపాకల మహేష్ పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో ప్లాట్ల బాధితులకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి, జులై 19 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని 458 సర్వే నెంబర్ లో గత 15 సంవత్సరాల క్రితం కొందరు వ్యాపారులు ప్లాట్ లు వేశారు. అందులో కనకదుర్గ వెంచర్, శ్రీనివాస వెంచర్ లలో 450 మంది ప్లాట్ల యజమానులు ఉన్నారని అన్నారు. కానీ హైద్రాబాద్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు ఈ 458 సర్వే నెంబర్ తో పాటు ఇదే రెవెన్యూ పరిధిలోని 545, 555 సర్వే నెంబర్ లను కలుపుకొని మొత్తం 13 ఎకరాల 39 గుంటలు మాఫీ ఇనామని వనపర్తి ఆర్డీఓ కూ అప్పీల్ చేశారని పేర్కొన్నారు. ఇట్టి విషయంలో వనపర్తి ఆర్డీఓ చుట్టూ ప్రక్కల రైతులతో గాని, ప్లాట్ యజమానులతో గాని సమగ్ర విచారణ చేయకుండా తూతూ మంత్రంగా విచారణ జరిపి హైదరాబాద్ వాసులకు ఇట్టి భూమి చెందేవిధంగా ఆక్యూపెన్సీ రైట్ సర్టిఫికెట్ ఇంప్లిమెంటేషన్ కొరకు స్థానిక ఎమ్మార్వో ఇచ్చారని తెలిపారు. విషయం తెలుసుకున్న ప్లాట్ ల యజమానులు, రైతులు విచారణ జరపకుండా వేరే వారికి భూములు అప్ప జెప్పడం పై తీవ్ర నిరసన తెలుపుతూ, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. ఇంప్లిమెంటేషన్ అప్పజెప్పాలని కోరుతూ, మాకు అన్యాయం జరగకుండా మా ప్లాట్ లు, భూములు మాకే దక్కాలని కోరుతూ శుక్రవారం పెబ్బేరులో అభివృద్ధి కార్యక్రమాల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు వెంచర్ దగ్గర 100 మంది బాధితులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె కిరణ్ కుమార్ గౌడ్, పరుశరాముడు, మైబు శివారెడ్డి, ఎల్ల స్వామి, వెంకటేష్, నాగేశ్వర్ రెడ్డి, నిజాముద్దీన్, సర్వేష్, వెంకట రాములు, ప్లాట్ల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన





**వనపర్తి, జులై 19 (ప్రజా జ్యోతి):** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు డీఎన్ఆర్ వొకేషనల్ కళాశాలలో బాల, బాలికలకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం రాంబాబు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల దుష్ప్రభావాల గురించి వివరించారు. మాదక ద్రవ్యాలు మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే కొన్ని పదార్థాలను ప్రపంచమంతా డ్రగ్స్ అంటారని తెలిపారు. మాదక ద్రవ్యాలను వాడటం ప్రమాదమైన వ్యసనం అని అన్నారు. ఈనాటి యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గాలు నడిపిస్తున్న దురలవాటులలో మాదకద్రవాల వినియోగం తీవ్రమైనదనీగా ఉందనీ పేర్కొన్నారు. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావకాలు మాదకద్రవాల వివిధ రకాలు ఉన్నాయని వాటిలో నల్లమందు, మార్ఫిన్, హెరాయిన, గంజాయి మాదకద్రవ్యాలు అక్రమ వ్యాపారులు దొంగ రవాణాకు పాల్పడుతూ యువత వాటిని వినియోగిస్తూ చెడిపోయి తమ జీవితాలను తాము స్వయంగా చేతులారా నాశనం చేసుకుంటున్నారని వాటికి దూరంగా ఉండాలని కోరారు. వీటికి అలవాటు పడితే విద్యార్థులు, యువకులు, చదువులు వదిలి సర్వసం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారనీ ఒకసారి దీనికి బానిసలుగా మారి ఎంతటి ఆకృత్యాలు, నేరాలు చేయడానికి అయినా వెనుకాడరనీ తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడిన వారికి చికిత్స చేయడానికి డి అడిక్షన్ కేంద్రాలు, మానసిక వైద్యుల ద్వారా చికిత్స చేసి నయం చేసుకోవచ్చుననీ అన్నారు. విద్యార్థులందరూ ఎవరు కూడా మాదకద్రవ్యాలు దురలవాట్లకు, వాళ్లకు దూరంగా ఉండి మంచి జీవితాన్ని అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ స్వరూప, చైల్డ్ లైన్ మెంబర్ రాజు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

– సైబర్ క్రైమ్ డీఎస్పీ రత్నం



**వనపర్తి, జులై 19 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్, ఐపీఎస్ ఆదేశానుసారం సైబర్ క్రైమ్ డీఎస్పీ రత్నం మదనాపురం ప్రభుత్వ హై స్కూల్ లో విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ రత్నం మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల నుంచి మీ అకౌంట్ కు సంబంధించి వచ్చే ఫోన్ కాల్స్ ని నమ్మవద్దనీ అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి వివరాలను అడిగితే చెప్పవద్దనీ, మీకు లాటరీ తగిలిందని మీ అకౌంట్ కు సంబంధించిన వివరాలు తెలపండి అని అంటే నమ్మవద్దనీ చెప్పారు. మీ ఆధార్ కార్డు లేదా మీ క్రెడిట్ కార్డు లేదా మీ బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేస్తున్నామని అప్డేట్ గురించి మిమ్మల్ని ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంప్రదిస్తే నమ్మవద్దనీ తెలిపారు. మీ పేరు పై పార్సిల్ వచ్చిందని ఎవరైనా మిమ్మల్ని బెదిరింపులకు గురిచేసిన లేదా డబ్బులు పంపమని బెదిరించిన నమ్మవద్దని, ఎవరికి డబ్బులు పంపవద్దన్నారు. మీకు వాట్సాప్ లో వీడియో కాల్ చేసి మేము సైబర్ క్రైమ్ పోలీసులం మీరు సైబర్ క్రైమ్ చేశారనీ మీ పై సైబర్ కేసు నమోదు చేస్తున్నామని అంటే నమ్మవద్దనీ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారు. దీన్ని మనము ఆమోదం చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కి వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్తున్నదనీ అప్రమత్తంగా ఉండాలన్నారు. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే, ఫోన్ పే, యుపిఐ ద్వార డబ్బులు దోచేస్తున్నారనీ, ట్రేండింగ్ లో వున్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారనీ అవగాహన కల్పించారు. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యలని లేదా www.cyber-crime.gov.in లో రిపోర్ట్ చెయ్యలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో సైబర్ డీఎస్పీ ఎస్పి రత్నం, మదనాపూర్ పోలీస్ సిబ్బంది, మదనాపురం గవర్నమెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మద్దిలేటి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదరికంతో బాధపడుతున్న కార్యకర్త వెంకటయ్యకు చేయూత



**కల్వకుర్తి జులై19 ప్రజా జ్యోతి** కల్వకుర్తి మండల పరిధిలోని గ్రామానికి చెందిన కడ్తాల వెంకటయ్య కు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని హాస్పిటల్ కు వెళ్లలేని స్థితిలో ఉన్న విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు కాయితీ ఆశాదీప్ రెడ్డి కార్యకర్తను పరామర్శించి ఆధ్వర్యంలో అండగా ఉంటానని భరోసా నిచ్చి 30 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా వారి ఇంటికి వెళ్లిఅందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మైనార్టీ నాయకులు నిజాముద్దీన్, నాయకులు శేఖరెడ్డి,జలాల్,సుధాకర్ రెడ్డి,వజ్ర లింగం, శ్రీశైలం, రవి, గౌసుద్దీన్, పాండు,శ్రీనివాసులు, శ్రీకాంత్ గౌడ్, మేకల స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రుణమాఫీ విషయంలో రైతులు సైబర్ నేరస్థుల వలలో పడొద్దు: ఎస్సై కురుమయ్య




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 19 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీని అదనుగా తీసుకొని సైబర్ నేరస్థులు బ్యాంకుల పేరుతో, వాట్సాప్ ప్రొఫైల్ ఫోటోలో బ్యాంకు లోగో లతో వాట్సాప్‌లో బ్లూ కలర్ లో కొన్ని మోసపూరితమైన లింకులు పంపి మోసాలకు పాల్పడుతున్నారు. అటువంటి వారి పట్ల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలం ప్రజలకు స్థానిక ఎస్సై సి.కురుమయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా వ్యక్తులు సైబర్ నేరగాల్లు పంపిన లింక్‌లు టచ్ చేసిన లేక డౌన్లోడ్ చేసుకున్న వారి వాట్సాప్ సైబర్ నేరగాళ్ల కంట్రోల్‌కు వెళ్లి పోతుందన్నారు. అంతే కాకుండా కాంటాక్ట్‌లో వున్న ప్రతి ఒక్కరికి మనం పంపినట్లే తప్పుడు మెసేజ్ వెళ్తున్నదన్నారు. తద్వారా మీకు తెలిసిన వాళ్ల నుంచి మీ పేరుతో డబ్బులు పంపించమని వాట్సాప్ ద్వారా కోరుతున్నారని తెలిపారు. గుర్తు తెలియని బ్లూ కలర్ లింకులను గాని లేదా ఏపీకే ఫైల్ కానీ డౌన్లోడ్ చేసుకుంటే, సైబర్ నేరస్థులు మీ గూగుల్, ఫోన్ పే యూపీఐ ఐడీల ద్వారా మీకు తెలియకుండానే డబ్బులు దోచేసే ప్రమాదం ఉందన్నారు. ఏపీకే ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యొద్దన్నారు. ఏదైనా కారణంతో వాట్సాప్ అకౌంట్ పనిచేయకుంటే వెంటనే వాట్సాప్ అప్లికేషన్‌ని డిలీట్ చేసి మళ్ళీ కొత్తగా డౌన్లోడ్ చేసుకొని ఆక్టివేట్ చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ సైబర్ మోసాలకు గురి అయితే ఎప్పుడైనా వెంటనే 1930 కి కాల్ లేదా www.cybercrime.gov.in లో రిపోర్ట్ చేయాలన్నారు. నేరం జరిగిన తర్వాత ఎంత త్వరగా పై నెంబర్ కి కాల్ చేసి రిపోర్టు చేస్తే అంత త్వరగా డబ్బులు సైబర్ చేతిలో పడకుండా కాపాడే అవకాశం ఉంటుందని ఎస్సై సీ.కురుమయ్య తెలిపారు.

# ఆదాయ పన్ను రిఫండ్ కొరకు అక్రమ మార్గాలు యెంచుకోవద్దు

– నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

– ఆదాయ పన్ను వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలి

– ఐటీ అదనపు కమిషనర్ సుమిత పరమట, ఐఆర్ఎస్






**వనపర్తి, జులై 19 (ప్రజా జ్యోతి):** ఆదాయ పన్ను రిఫండ్ కొరకు అక్రమ మార్గాలను అనుసరించొద్దని, సక్రమంగా పన్ను చెల్లించి దేశాభివృద్ధికి సహకరించాలని ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ సుమిత పరిమట అన్నారు. శుక్ర వారం ఐడిఓసి వనపర్తి కార్యాలయంలో ఉద్యోగులకు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు అంశంపై ఏర్పాటు చేసిన ఒకరోజు వర్క్ షాప్ కు ఆమె జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వివరిస్తూ ఆదాయ పన్నులో మినహాయింపులకు ప్రభుత్వం వివిధ పథకాలతో ఉద్యోగులకు అవకాశం కల్పించిన సద్వినియోగం చేసుకోవటం లేదన్నారు. చాలా మంది ఉద్యోగులు పన్ను మినహాయింపు పొందేందుకు రిటర్నుల్లో తప్పుడు సమాచారం నమోదు చేస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. ఢిల్లీ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో 20 శాతం, 30 శాతం రిఫండ్ తీసుకుంటుంటే, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మాత్రం చాలామంది 90 నుంచి 100 శాతం రిఫండ్ చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ రేంజ్–5 పరిధిలో తప్పుడు వివరాలు సమర్పించిన రిటర్నులు 14వేలు గుర్తిస్తే అందులో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 10,635 ఉన్నాయని తెలిపారు. రిపండ్ ఇప్పించి 5, 10 శాతం కమీషన్లు పొందేందుకు ఐటీ ప్రాక్టీషనర్లు తప్పుడు పత్రాలు సమర్పిస్తున్నారని, ఇలాంటివి పట్టుబడితే ఉద్యోగులే తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. ఉద్యోగులకు వచ్చే మూల వేతనం వివరాలన్నీ తమ వద్ద ఉన్నాయని, పలువురు తమ వేతనాలను తక్కువ వేసి రిటర్న్ ఫైల్ చేస్తున్నారని, ఇలాంటి వారిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు. బ్యాంకులు, రిజిస్ట్రేషన్ శాఖలో క్రయవిక్రయాల లావాదేవీలు, ఎలక్ట్రికల్, గృహోపకరణాలు, వాహనాల కొనుగోళ్లు, బీమా ప్రీమియం చెల్లింపులు తదితరాల వివరాలన్నీ ఎప్పటికప్పుడు తమకు అందుతూనే ఉంటాయని చెప్పారు. వారంతా తమ ఆదాయ పన్ను వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, లేక పోతే అక్రమంగా రిఫండ్ చేసిన సొమ్ముతో పాటు 1.30 వరకు వడ్డీ, 200 శాతం జరిమానా విధిస్తామని హెచ్చరించారు. 2021–22, 2022–23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఆదాయ పన్ను శాఖకు సమర్పించిన పత్రాల్లో తప్పులు ఉంటే సవరించి మళ్లీ సమర్పించాలని సూచించారు. ఇందుకు వచ్చే ఏడాది మార్చి 31 వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే తప్పుడు వివరాలు సమర్పించిన చాలా మంది ఉద్యోగులను గుర్తించి నోటీసులు, ఎస్ఎంఎస్ పంపించామని చెప్పారు. ఏటా ఆదాయ పన్ను వివరాలను జులై 31వ తేదీ వరకు సమర్పించాలన్నారు. ఐటీ ప్రాక్టీ షనర్స్ నమ్మి మోసపోవద్దని, సందేహాలు ఉంటే తమ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ప్రభుత్వానికి సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ వర్క్ షాప్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆదాయ పన్ను శాఖ జిల్లా అధికారి మనోజ్ కుమార్, జిల్లా అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది సగం రుణమాఫీతో ఆర్భాటపు సంబరాలు

– బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ – మోసానికి పెట్టింది పేరు కాంగ్రెస్ పార్టీ

– రైతు బంధు నిధులు.. ఋణ మాఫీకి మళ్లింపు – పుర మాజీ చైర్మన్ వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్



**వనపర్తి టౌన్, జులై 19 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ ఒకేసారి మాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి రైతు భరోస ఎగ్గొట్టి కొంతమంది రైతులకు 6000వేల కోట్లతో ఒక లక్ష ఋణ మాఫీ చేయడం రైతులను మోసం చేయడమే అవుతుందని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ దుయ్యబట్టారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 2లక్షల ఋణ మాఫీపై రైతాంగాన్ని మభ్యపెడుతుందని అన్నారు. 6వేల కోట్లతో ఋణ మాఫీ అవుతుందా అని ప్రశ్నించారు. యాసంగి రైతుబంధులోనే రైతులకు 2వేల కోట్లు ఎగ్గొట్టి వానాకాలం రైతుబంధు గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. రైతులకు ఎకరాకు 7500చొప్పున 10వేల కోట్లు ఎగ్గొట్టారని విమర్శించారు. కోటి 73లక్షల మహిళలకు 2500 చొప్పున ఈ ప్రభుత్వం బాకీ పడిందనీ, కౌలు రైతులకు ఇస్తామన్న రైతుబంధు కూడా ఈ ప్రభుత్వం తీలోకాలు ఇచ్చిందని వారు ఇచ్చిన మాట ప్రకారం ఒకే సమయంలో రైతుబంధు, ఋణ మాఫీ, రైతు బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు నెలకు రెండు వేల చొప్పున, నిరుద్యోగులకు 4వేల చొప్పున, భూమి లేని కౌలు రైతులకు 15 వేల చొప్పున 6240 కోట్లు ఇవ్వాలని, వరిధాన్యంపై 6500 కోట్ల బోనస్ అన్ని ఏగ్గొట్టి కేవలం 6వేల కోట్లతో ఒక లక్ష ఋణ మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో నందిమల్ల అశోక్, నాగన్న యాదవ్, సింగిల్ విండో ప్రెసిడెంట్ వాసుదేవ రెడ్డి, గంధం పరంజ్యోతి, స్టార్ రహీమ్, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై మంత్రికి వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు



**ప్రజా జ్యోతి జూలై 19 విపనగండ్ల:–** విపనగండ్ల మండల కేంద్రానికి రైతు రుణమాఫీ వేడుకలలో భాగంగా వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కి మండలం లోని పలు గ్రామాల్లో వున్న ప్రజా సమస్యల పై సిపిఎం మండల నాయకులు బాల్ రెడ్డి,ఆధ్వర్యం లో మంత్రి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగోటం, గోపాల్ దీన్నే, లింకు కెనాల్ భూనిర్వాహితులకు ఎకరాకు 30 లక్షల పరిహారం ఇవ్వాలని, వివిధ గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు, వీధిలైట్ల సమస్య, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, మండల కేంద్రం లో ప్రభుత్వ ఆస్పిటల్ లో ఉన్న సిబ్బంది కొరతను, గోపాల్ దీన్నే గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం, ఇలా అనేక గ్రామాల్లో వున్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం ఇచ్చి సమస్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు మౌలాలి,రామచంద్రయ్య గౌడ్,రాముడు,ముత్యాలు, వెంకటయ్య,ఆశన్న,ఈశ్వర్, రామకృష్ణ,లక్ష్మణ్,తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థులు వసతులను సద్వినియోగపరుచుకొని భవిష్యత్తులో రాణించాలి

– జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

– విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

**నాగర్ కర్నూల్ జులై 19( ప్రజా జ్యోతి ప్రతినిధి)** విద్యార్థులు ప్రభుత్వం అందించే వసతులను సద్వినియోగం చేసుకొని మంచి విద్యను నేర్చుకొని జీవితంలో రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం బిజినపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా కలెక్టర్సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో ఇంటర్మీడియట్ ఎంపీసీ, పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయుల కొరత ఏమైనా ఉన్నాయా, బోధన ప్రమాణాలు పాటిస్తున్నారా,అదేవిధంగా నెలవారి బోధనా అంశాలు సరిగా పాటిస్తున్నారా లేదా అనిఅడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాలకు కావలసిన వాటిని తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. ప్రత్యేకంగా పలువురు విద్యార్థులతో సమస్యలపరంగా ముచ్చటించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన విద్యతో ఉన్నత స్థానంలో రాణించాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. గణితం సబ్జెక్టుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, తదితర అంశాలను ప్రిన్సిపల్ సునీతతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఐదో తరగతి నుండి ఇంటర్ వరకు 570 మంది విద్యార్థులు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని, వసతి గృహంలోని పలు సమస్యలను ప్రిన్సిపల్, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్అనంతరం డైనింగ్ హాల్ లో విద్యార్థులతోపాటు కలెక్టర్ భోజనం చేశారు. మధ్యాహ్న భోజనంలో ఆకుకూర పప్పు, గుడ్డు పులుసు, సాంబార్ శుక్రవారం మధ్యాహ్నం మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేశారు. భోజనం చేస్తూ విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ మెనూ ప్రకారంగా భోజనాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా అందించే ఉదయం అల్పాహారం, సాయంత్ర సమయంలో స్నాక్స్ ఏ రకంగా అందిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్తో పాటు వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలని సూచించారు. విద్యార్థులు ఆడే క్రీడల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యాన్ని సాధించాలని, క్రీడల ద్వారా శారీరక ,మానసిక ఆరోగ్యం లభిస్తుందని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. మళ్లీ సందర్శించే నాటికి పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట బిజినపల్లి తహసిల్దార్ శ్రీరాములు, పాఠశాల ప్రిన్సిపల్ సునీత తదితరులు ఉన్నారు.

# కలిసి పని చేద్దాం శాంతి భద్రతలను కాపాడుదాం

– జిల్లా ఎస్పీ గిరిధర్ కలిసి సన్మానించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి టౌన్, జులై 19 (ప్రజా జ్యోతి):** జిల్లా ఎస్పీగా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా మనం సమన్వయంతో కలిసి పని చేస్తూ శాంతి భద్రతలను కాపాడదామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్పి గిరిధర్ తో ఆయన శుక్రవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో "లా అండ్ ఆర్డర్" పరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘనపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగల్ విండో అధ్యక్షుడు సాయిచరణ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అవినీతికి తావు లేదు

– మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజా జ్యోతి జూలై 19 విపనగండ్ల:-** విపనగండ్ల మండల కేంద్రం లో రైతు రుణమాఫీ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన లో అవినీతికి అస్కారం లేదని, అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అధికారులకు మంత్రి జూపల్లి సూచించారు. మండలం లో వివిధ అంశాల పై అధికారుల తో మంత్రి విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. మహిళా సమాఖ్య, రైతాంగం, స్థానిక ప్రజా సమస్యల పై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలన లో గాడి తప్పిన వ్యవస్థను బాగు చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అవినీతికి తావు లేదనే సందేశం పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు వెళ్లాలన్నారు. ఎట్టి పరిస్థితిల్లో అవినీతిని సహించేది లేదని పునరుద్ఘాటించారు. లంచాలు అడిగితే తన దృష్టికి తేవాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. బీమా, జూరాల నీటి పారుదల ప్రాజెక్ట్ ల ఆయకట్టుకు సక్రమంగా సాగు నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మోటార్లకు కనెక్షన్లు ఇవ్వడంలో, ట్రాన్స్ఫారాలను ఏర్పాటు చేయడం లో జాప్యం చేయ రాదని, రైతులను ఇబ్బంది పెట్టవద్దని విద్యుత్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మంత్రి జూపల్లి తో పాటు వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# సాయినగర్ కాలనిలో కంపచెట్ల తొలిగింపు





**నాగర్ కర్నూల్ జులై19( ప్రజా జ్యోతి ప్రతినిధి)**అచ్చంపేట పురపరిదిలోని రెండవ కాలోనిలో శుక్రవారం పురపాలక సంగం వారి ఆధ్వర్యంలో రోడ్ల పై ఉన్న కంప చెట్లను తొలగించడం జరిగిందని కౌన్సెలర్ సుంకరి నిర్మల బాలరాజు పేర్కొన్నారు. ఈ సందర్బంగా సుంకరి నిర్మల బాలరాజు మాట్లాడుతూ మున్సిపల్ చెర్మెన్ గార్లపాటి శ్రీనావస్ సహాయ సహకరాలతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అదేవిదంగా కాలోనిలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు. చేసినట్లువివరించారు. అదేవిదంగావర్షాకాల నేపత్యంలో పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని ప్రజలకు సూచించారు. కౌన్సిలర్ వెంట కృష్ణయ్య,రాజు మహేష్, తదితరులు ఉన్నారు. రుణమాఫీ సందర్బంగా ఏడ్లబండి ర్యాలీ కాంగ్రెస్ ప్రభుత్వం మాటకు కట్టుబడి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం ద్వారా సాయినగర్ కాలోనిలో ఉన్న రైతులు సంబరాల్లో భాగంగా శుక్రవారం కౌన్సిలర్ సుంకరి బాలరాజతోకలసి సైనగర్ కాలనీ నుంచి అంబెద్కర్ చోరస్తా వరకు ఎద్దుల ర్యాలీ నిర్వహించి,సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే వంశీకృష్ణ చిత్ర పాటలకు క్షిరాభిషేకం చేశారు. ఈ ర్యాలీలో రైతులు లింగం ,మహేష్,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గోరింటాకు ఉత్సవ వేడుకలు



**నాగర్ కర్నూల్ జులై 19( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఆషాడ మాసం సందర్భంగా శుక్రవారం అంజలి మాత సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా గోరింటాకు ఉత్సవం జరుపుకున్నారు. గోరింటాకు ఉత్సవం సందర్భంగా ఆకులను తెంపి నోరి అరచేతులకు గోరింటాకు పెట్టుకోవడం జరిగిందని అంజనీమాత సేవా సంఘం ప్రతి నిధులు వివరించారు. అదేవిధంగా సమాజంలో ప్రతి ఒక్కరు భారత దేశ సంస్కృతిని ఆచరించాలని సేవా సమితి అధ్యక్షురాలు సునీత భాయ్ పేర్కొన్నారు. గోరింటాకు కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి దసపత్రి శకుంతల కోశాధికారి ఓబులశెట్టి హేమలత, ఉపాధ్యక్షులు మంగమ్మ ,చంద్రకళ, నారాయణమ్మ ,కవిత, అశ్విని, వరలక్ష్మి ఝాన్సీ ,బట్టి జ్యోతిలక్ష్మి ,రాజేశ్వరి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థులకు నోట్ బుక్‌లు అందజేత



**దోమ జూలై 19 (ప్రజా జ్యోతి) :** సౌదీ అరేబియా యూనివర్సిటీ ప్రొపెసర్ హైదరాబాద్ వాసి డాక్టర్ శ్రీదేవి భర్త సురేష్ ప్రైమరీ స్కూల్ బుద్లాపూర్ ,బ్రహ్మణపల్లి పాఠశాలలో ని విద్యార్థులందరికి నోట్ బుక్స్, పెన్ను లు, బిస్కెట్ లు డోనేట్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ ఎంఈఓ హరిచందర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..మా మండలం లో ఉన్న చాలా ఊర్ల పాఠశాలలో చాలా పేద విద్యార్థులు ఉంటారు. వారికి నోట్ బుక్స్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా చాలా స్కూల్ ల లో పేద విద్యార్థులు ఉంటారు వారికి కూడా ఇస్తే బాగుంటుందని భవిష్యత్ లో ఇంకా అనేక మంది పేద విద్యార్థులకు మీరు సేవ చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్ యం లాల్య నాయక్ ,జిల్లా జెఏసి నాయకుడు ముకుంద నాగేశ్వర్, రాములు, పాఠశాల హెచ్ యం వెంకట్ రెడ్డి , లక్ష్మణ్, బుద్లాపూర్ మాజీ సర్పంచ్ మధావులు,పాండు నాయక్, సిఆర్పీ రెడ్యానాయక్, శ్రీశైలం, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

– విద్యుత్ ఏడిఈ సత్యనారాయణ రెడ్డి




**వికారాబాద్ ప్రతినిధి, జూలై 19(ప్రజా జ్యోతి):** నేడు ధారూర్ మండల పరిధిలోని మున్నూరు సోమారం సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని వికారాబాద్ ఏ డి ఈ సత్యనారాయణ రెడ్డి, ధారూర్ విద్యుత్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి మున్నూరు సోమారం సబ్ స్టేషన్ పరిధిలోని ఎబ్బనూరు, కేరెల్లి, బాచారం, మున్నూరు సోమారం, కాచారం, జైదుపల్లి, గోదంగూడా, కొండాపూర్ గ్రామాలలో శనివారం ఉదయం 10:00 నుండి, మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని ప్రకటనలో కోరారు.

# పశువైద్యం.. దైవాధీనం: అందని ద్రాక్షలా మారిన పశువైద్యం

– పల్లెల్లో సక్రమంగా తెరచుకోని వైద్యశాలలు

– పిచ్చి మొక్కలు.. వ్యాధులకు నిలయంగా మారిన గుబ్బడి పత్తేపూర్ పశు వైద్యశాల

– సంబంధిత అధికారులు చొరవ చూపాలని కోరుతున్న గ్రామస్తులు



**నవాబుపేట్ జూలై 19 (ప్రజా జ్యోతి)** పశువైద్యంపై నిర్లక్ష్యం కొనసాగుతుంది మూగజీవాలే కదా అని బతికిన చచ్చిన ప్రశ్నించేవారెవరు అనే రీతిలో నవాబుపేట మండలం గుబ్బడి ఫతేపూర్ గ్రామంలో పశువైద్య సేవలు అందిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పశు వైద్యశాలలో డాక్టర్లు కొరత ఉంది,వైద్యులు ఉన్నచోట్ల అందుబాటులో లేనిఅందుబాటులో లేని పరిస్థితి నెలకొంది. పశు వైద్యశాల ఉన్నప్పటికీ పశువులకు వైద్యం అందించే నాథుడే కరువయ్యాడని గ్రామ ప్రజలు చెప్పుకొస్తున్నారు. మూగజీవాలకు పశువైద్యం గ్రామాలల్లో అందని ద్రాక్షలా మారింది. పశు వైద్యశాలల్లో సిబ్బంది కొరతతో పాటు సరిపడా వసతులు లేక పశువులకు సరైన వైద్యం అందడం లేదు. వసతులు ఉన్నచోట మాత్రం పశు వైద్యాధికారులు రాకుండా విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో మూగజీవాలకు సరైన వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయనే తెలుస్తుంది. కొత్తగా ఇటీవలే కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వంపై కోటి ఆశలు పెట్టుకున్నారు. ఈ సారైనా పశుసంవర్ధక శాఖలో ఫోస్టుల భర్తీకి మోక్షం కలగక పోదా అని పాడి రైతులు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు. దీనితో గ్రామాలలో ఉన్నటువంటి పశువుల ఆస్పత్రిలో వైద్యులు వచ్చి పశువులకు వైద్యం చేస్తారని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.– వారానికి రెండు రోజు మాత్రమే. గ్రామాల్లోని పశు వైద్యులు నెలంతా విధుల్లో ఉండాలి. కానీ తాము ఎలా పనిచేసినా ఎవరూ పట్టించుకోరనే ధీమాతో కొంతమంది వైద్యులు ఆస్పత్రుల్లోని వాచ్‌మెన్, కాంపౌండర్ల మీద బాధ్యతలు వదిలేసి ఎంచక్కా ప్రైవేటు వ్యాపారాలు చేసుకుంటున్నారు. వారానికి ఒకటి లేదా రెండు రోజులు ఆసుపత్రికి వచ్చి హాజరు పట్టికలో సంతకం పెట్టి ఒంటి గంటకే తిరుగుముఖం పడుతున్నారు. గ్రామాల్లో పశు వైద్యశాలలు సక్రమంగా తెరుచుకోవడం లేదని తెలిసినా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండిపోవడంతో పశువైద్యులు ఆడిందే ఆటగా సాగుతోంది. నవాబ్ పేట్ మండలం గుబ్బడి పత్తేపూర్ గ్రామంలో ఉన్న పశు వైద్యశాలను చూస్తేనే కనీసం ఆ ఆసుపత్రికి వైద్యులు వస్తున్నారా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. పశువైద్యశాల ఆవరణలో చూస్తుంటే ఇది ప్రభుత్వ ఆసుపత్రేనా...? అనే విధంగా ఉంది. అసలే వర్షాకాలంలో పశువులు రోగాల బారిన పడుతుంటాయి. ఈ పశుఆసుపత్రి ఆవరణలో మొలచిన గడ్డి గుంతల నిలుచున్న నీరు అటుగా వెళ్లిన పశువులు తాగితే లేని జబ్బులు పశువులకు తగిలే అవకాశం ఉంది అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పశువుల ఆసుపత్రి పక్కనే అంగన్వాడి సెంటర్ ఉండడంతో అందులో ఉన్న చిన్నపిల్లలకు కూడా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని సంబంధిత శాఖ అధికారులు స్పందించి పశు వైద్యశాలను శుభ్రం చేయించి అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎల్లమ్మచెరువు వద్ద పైప్ లైన్
# నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జులై 19 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు సర్ ప్లస్ నాలా వరకు రెండు కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న భూగర్భ పైప్ లైన్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డి.ఇ రమేష్, ఈ.ఇ గోవర్ధన్, ఎస్.ఇ చెన్నారెడ్డి, ఏ.ఇ శ్రావణి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని శుభోదయ కాలనీ పరిసర ప్రాంతాలలో రోడ్డు మీద నిలిచిపోతున్న వరద నీరుని ప్రస్తుతం నిర్మిస్తున్న పైప్ లైన్ల ద్వారా నేరుగా ఎల్లమ్మచెరువు సర్ ప్లస్ నాలలో కలిసేటట్లుగా నిర్మాణం జరుగుతుందని అన్నారు. చిన్న వర్షానికి కూడా గతంలో చాలాసార్లు ఇండియన్ బ్యాంక్ వద్ద నీరు నిలిచిపోయి పక్కన ఉన్న ఇండ్లలోకి, అపార్టుమెంట్ సెల్లార్ లోకి నీరు చేరి ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఈ భూగర్భ పైప్ లైన్ నిర్మాణంతో వరద నీటి సమస్య తొలగిపోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, యాదగిరి, మహేష్, ఫారూఖ్, ఖలీమ్, షకీల్ మున్నా, సంతోష్ బిరాదర్, ఉమేష్, బషీర్, అజామ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ నిర్ణయం చరిత్రాత్మకమైనది

– ఉద్దెమర్రిలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**శామీర్ పేట్,జూలై 19(ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కృషి చేస్తుందని ఉద్దెమర్రి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం మేడ్చల్ జిల్లా మూడుచింతల పల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రుణమాఫీ హామీని కాంగ్రెస్ నెరవేర్చిందని రైతులకు రుణభారాన్ని తగ్గించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేయక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. ఏక కాలంలో రైతు రు-ణమాఫీ పథకం అమలు చేయడం చరితాత్మికమైన నిర్ణయం అని అన్నారు. మొదటి దశలో లక్ష రు-ణమాఫీ ఉన్న రైతులకు మాఫీ చేస్తూ ఆగస్టు 15 లోపు రెండు లక్షల వరకు రైతుల మొత్తం రుణమాఫీ చేసేందుకు సిద్ధమైందన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ లు, దోసకాయల వెంకటేష్, పట్ట బాల్ నరసింహ, పార్టీ నాయకులు నేమూరి విష్ణు గౌడ్, నల్ల ప్రభాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి బలరాం రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, ఆంజనేయులు, రైతు సంఘం సభ్యులు ఏ.మల్లేష్, కె.నర్సింహులు, సిహెచ్,రాములు, ఎన్ ఆగయ్య, ఎన్ బాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో నల్ల పోచమ్మ ఆలయంలో మకర తోరణం ఏర్పాటు

**శామీర్ పేట్, జులై 19 (ప్రజాజ్యోతి)** నల్ల పోచమ్మ ఆలయంలో దాత సహకారంతో మకర తోరణం ఏర్పాటు చేశారు. మండల కేంద్రం శామీర్ పేట శ్రీనల్లపోచమ్మ దేవాలయంలో అమ్మవారికి శామీర్ పేటకు చెందిన డీజీ వెంకటేష్ గౌడ్ దాతగా ముందుకు వచ్చి మకర తోరణం శుక్రవారం అందజేశారు. బ్రాహ్మణుడు పవన్ కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మకర తోరణం అలంకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు డి జి సాయిలు గౌడ్, అక్షయ్ కుమార్, నరేష్, సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్ల ఉచ్చునుంచి అప్రమత్తంగా ఉండాలి

గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సిఐ నర్సింహారావు

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




**యాచారం, జులై 19 (ప్రజాజ్యోతి):** ఇటీవల ఆన్లైన్ మోసాలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సిఐ నర్సింహారావు . శుక్రవారం సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో మేడిపల్లి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సిఐ మాట్లాడుతూ.. సైబర్ మోసగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అమాయకులను బురిడీ కొట్టిస్తూ అనేక రకాలుగా నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. లోన్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసి అప్పులు తీసుకుంటున్నారా? అని మాటలు కలిపి డౌన్‌లోడ్ చేయించి అకౌంట్‌లో డబ్బులు మాయం చేస్తారని యాప్ ల ద్వారా క్యూఆర్ కోడ్ ల ద్వారా, సోషల్ మీడియా ద్వారా, లాటరీల పేరుతో, కస్టమర్ కేర్ మోసాల ద్వారా నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. సైబర్ నేరాలు తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

– విద్యార్థులకు ఐడి కార్డ్, బెల్టుల పంపిణీ చేసిన గోనె హన్మంత రెడ్డి



**శామీర్ పేట్, జులై 19 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ట్రస్మా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గోనె హనుమంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మూడు చింతలపల్లి మండలం కేశవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అద్రాస్ పల్లి లోని ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులకు రూ.25 వేల విలువచేసే ఐడి కార్డులు, బెల్టులు, టైలను పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు సుబ్బారావు, రాజశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ గోపాల్ చారి, అద్రాస్ పల్లి పంచాయతీ సెక్రెటరీ ఉషారాణి, బిల్ కలెక్టర్ విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 4వ విడత సభ్యత్వం
# నమోదును ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, జులై 19 (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో ప్రారంభమైన జనసేన పార్టీ నాల్గవ విడత సభ్యత్వ నమోదును నూతన, రెన్యువల్ కార్యక్రమంలో భాగంగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ లో గల జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మొట్టమొదటగా తన సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యకర్తలకు అండగా నిలబడే సత్కార్యం అని అన్నారు. కార్యకర్తకి ప్రమాదవశాత్తు కష్టము వచ్చినప్పుడు వారి కుటుంబాలను జనసేన పార్టీ ద్వార ఆదుకోవడమే ఈ సభ్యత్వం యొక్క లక్ష్యం అని తలిపారు. జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ భావాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్తే నమోదు కార్యక్రమము జనసేన పార్టీకి, ప్రజలకు ఒక వారధి లాగా ఉంటుందని అన్నారు. ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేయించుకోవాలని, జనసేన నాయకులు, వీర మహిళలు ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాముల అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులను అందజేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు

**శామీర్ పేట్, జులై 19 (ప్రజాజ్యోతి)** క్రీడాకారులకు క్రీడా దుస్తులను వ్యాయామ ఉపాధ్యాయుడు అందజేశాడు. మూడు చింతలపల్లి మండలం కేశవరం పాఠశాలలో క్రీడా ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి బదిలీపై శామీర్ పేట కు పీడీగా వెళ్తున్న గోపాల్ చారి విద్యార్థులకు రూ.10,500 ఖర్చు చేసి క్రీడా దుస్తులను అందించాడు. ఈ సందర్భంగా ట్రస్మా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు గోనె హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనపరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. క్రీడాకారులపై అభిమానంతో వ్యాయామ ఉపాధ్యాయుడు క్రీడా దుస్తులు అందించాడని, ఉపాధ్యాయునికి హనుమంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజు చేస్తాం

- చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్
- షాబాద్ మండల కేంద్రంలో ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు
- షాబాద్ మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క ఫోటోలకు క్షీరారాభిశేకం





**షాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి (19.08.2024)** ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజుగా చూడాలనే గొప్ప లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయ-ఎమే రైతు రుణమాఫీ పథకమని చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ " అన్నారు.ఆయన ఆధ్వర్యంలో షాబాద్ లో శుక్రవారం నిర్వహించిన రైతు సంబరాల్లో భాగంగా రైతులతో కలిసి గ్రామంలో సంబరాలు నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఇంఛార్జి భీమ్ భరత్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, వరంగల్ డిక్లరేషన్ ద్వారా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రూ.2లక్షల రూపాయల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకోని సాహసోపేతమైన నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్నారన్నారు. మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ అప్పచెబితే కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ చేసిన అప్పులు తీర్చుతూ, వడ్డీ కడుతూ రూ.61లక్షల కోట్లతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. అందులో రూ.31వేల కోట్లు రైతులకే వెచ్చించిందన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన అభయ హస్తం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ఆరు నెలల్లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రభుత్వం రూ.30వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు.మహిళల ఆత్మగౌరవం కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్ సౌకర్యంతో 63కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణించారని, అందుకు ప్రభుత్వం రూ.2,153లక్షల కోట్లు ఆర్టీసీకి కేటాయించిందన్నారు. 40లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చేందుకు రూ.168కోట్లు ఖర్చు చేసిందన్నారు.గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్‌ను 46లక్షల మందికి ఇచ్చేందుకు రూ.168కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి రూ.680కోట్లు చెల్లించగా, 40లక్షల మంది లబ్ధి పొందారన్నారు. ఆగస్టు 15 లోగా రూ.2లక్షల రు-ణమాఫీ ఏక కాలంలో అవుతుందన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అధిక సంఖ్యలో సీట్లు సాధించుకోవాలని,అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి రామ్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రవిందర్ రెడ్డి,చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రాం,రవీందర్ రెడ్డి,చల్ల మాధవరెడ్డి,మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య,తమ్మలి రవీందర్,మద్దూరి మల్లేష్ ,కేశారం చెన్నయ్య,పామేన నర్సింలు,సంతోష్ రెడ్డి ,అస్మాత్ పాషా, అక్తర్ పాషా,గౌరీశ్వర్,చెంద్రయ్య,మాజీ సర్పంచ్ శివకుమార్ యాదవ్,షాబాద్ పహిల్వాన్, తొంట వెంకటయ్య, గూడూరు శ్రీను కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు...

# తెలంగాణ సెయిలర్ గోవర్ధన్‌కు స్వర్ణం ఖాయం




**హైదరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి) :** 15వ మాన్‌సూన్ రెగట్టా చాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్లు గోవర్ధన్ పల్లార, దీక్షిత కొమరవెల్లి, ఒడిశాకు చెందిన అలియా సబ్రీన్‌లు శనివారం జరిగిన పోటీల్లో సత్తా చాటారు. అండర్-16 ఆప్టిమిస్ట్ ఫ్లీట్ విభాగంలో గోవర్ధన్ మరో రేసు మిగిలుండగానే స్వర్ణం, మాన్‌సూన్ రెగట్టా ట్రోఫీని ఖాయం చేసుకున్నాడు. తొమ్మిది పాయింట్ల స్పష్టమైన ఆధిక్యంలో ఉన్న అతను రేపు, శనివారం జరిగే చివరి రేసులోనూ విజయం సాధిస్తే ఎస్‌హెచ్ బాబు స్మారక ట్రోఫీని కూడా గెలిచి డబుల్ ధమాకా మోగించనున్నాడు. దీక్షితకు రజతం ఖాయం అవ్వగా.. తెలంగాణకే చెందిన రిజ్వాన్ మొహమ్మద్ అనూహ్యంగా ముందుకొచ్చి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. అండర్-18 అంతర్జాతీయ 420 మిక్స్‌డ్ డబుల్స్ లో తనుజా కామేశ్వర్-గణేష్ పీర్కట్ల, వైష్ణవి వీరవంశం-శ్రవణ్ కత్రావత్ చెరో 14 పాయింట్లతో స్వర్ణం, రజతం కోసం పోటాపోటీగా తలపడుతున్నారు. అండర్-18 ఐఎల్‌సీఏ సింగల్ హ్యాండర్లో తెలంగాణకు చెందిన మాన్యరెడ్డి మూడో స్థానంలో నిలిచింది.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- రైతుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- చేవెళ్ల ఇంచార్జ్ పామేన భీమ్ భరత్
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన భీమ్ భరత్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల జూలై 19(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చేవెళ్ల ఇంచార్జ్ భీమ్ భరత్ తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రు-ణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి భీమ్ భరత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో ఉన్న మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటాలకి నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు తినిపించుకొని పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం వల్ల రైతుల్లో ఆనందం వ్యక్తం మవుతుందనీ పేర్కొన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వల్లే రైతుల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పార్టీ ముందుకు సాగుతుందన్నారు. అర్హులైన రైతుల రుణాలు మాఫీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటారెడ్డి, మాజీ సర్పంచ్ లు పడాల ప్రభాకర్, దావల్ గారి గోపాల్ రెడ్డి, రామచంద్రయ్య, కృష్ణ గౌడ్, మణికి రెడ్డి, మండల కార్యదర్శి గోపాల్ యాదవ్, మల్గారి మల్ రెడ్డి, మద్దూర్ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, సాయి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ బురాన్ సురేష్, మహేందర్, శివ, మల్లేష్ వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎం రాంచంద్రారెడ్డికి ఘనంగా వీడ్కోలు

- మౌలాలి పాఠశాల అభివృద్ధికి రాంచంద్రారెడ్డి కృషి అభినందనీయం
- ఎంఇఓ శశిధర్, కార్పొరేటర్ సునీత యాదవ్

**మౌలాలి, జూలై 19, (ప్రజాజ్యోతి):** మౌలాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంచంద్రారెడ్డి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా శుక్రవారం బాహార్ ఫంక్షన్ హాల్ లో ఆయన ఉద్యోగ విరమణ అభినందన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఓ శశిధర్, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు, హెచ్ ఎం రాంచంద్రారెడ్డినిశాలువాలు,పూలబొకేలతో ఘనంగా సన్మానించి మోమెంటో అందచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి పాఠశాల అభివృద్ధికి హెచ్‌ఎం రాంచంద్రారెడ్డిచేసిన సేవలు అభినందనీ యమన్నారు. పాఠశాల హెచ్‌ఎంగా ఆయన తన విధులను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తించారని కొనియాడారు. పాఠశాలలోని తోటిఉపాధ్యాయులను, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఎటువంటిఇబ్బందులు లేకుండా తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని తెలిపారు. విద్యాశాఖ నియమ నిబంధనల విషయంలో ఆయన ఖచ్చితత్వాన్ని పాటిస్తూ అందరిచేత మంచి పేరును సంపాదించు కున్నారన్నారు. గత 13 సంవత్సరాలుగా ఇటు మౌలాలి పాఠశాల నిర్వహణతో పాటు సమీపంలోని బోడబండ , మహాత్మాగాంధీనగర్, ఓల్డ్ సఫిల్ గూడ, కస్తూరీ బానగర్ లలోని ప్రాథమిక, అంగన్ వాడి పాఠశాలల ఉపాధ్యాయులతో సమన్వయం కొనసాగిస్తూ ఆయా పాఠశాలలోని సమస్యలను పరిష్కారానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.ఆయా పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు అత్యుత్తమ విద్యాభోధన అందించడంలోనూ తగిన సలహాలు, సూచనలను అందిస్తూ రాంచంద్రారెడ్డి తన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించి అందరికీ ఆదర్శంగా నిలిచారని తను చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నాచారం సుభాష్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూలకంటి వెంకట్ రెడ్డి, మౌలాలి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






### 2004-2005 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతున్న
### చిన్ననాటి స్నేహితులు మొయినబాద్ మండల్‌లో మెథడిస్ట్ చిల్డ్రన్స్ హై స్కూల్
## పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్న విద్యార్థులు ఉపాధ్యాయులు
- పాఠశాల రుణాన్ని ఎప్పటికీ మర్చిపోలేం - పాత జ్ఞాపకాలు స్నేహితులతో పంచుకున్నారు



**మొయినాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి)** వాళ్లంతా పూర్వ విద్యార్థులు... ఇరవై ఏండ్ల తరువాత కలుసుకున్నారు. మదుర జ్ఞాపకాలను పంచుకును పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. మొయినాబాద్ మండల కేంద్రంలోని మెథడిస్ట్ రూరల్ చిల్డ్రన్స్ హై స్కూల్లో 2004-05లో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శుక్రవారం మండల పరిధిలోని సురంగల్ గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసి 20 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అందరు ఒక వేదిక మీద కలుసుకుని పాఠశాల నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరిని ఒకరు ఎంతో ఆప్యాయంగా పలకరించుకుని కుటుంబ వివరాలను తెలుసుకున్నారు. ఎవరెవరు ఏమి పని చేస్తున్నారు. పిల్లలు ఏమి చదువుతున్నారు అనే వివరాలు ఒకరిని ఒకరు అడిగి తెలుసుకుని రోజంత ఎంతో ఉత్సాహంతో గడిపారు. పదవ తరగతిలో 80 మంది విద్యార్థులు ఉండగా పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనానికి 40 మంది పూర్వ విద్యార్థులు వచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం శ్రీకాంత్, కె విక్రంరెడ్డి, సీ.మధుసుదన్ గౌడ్, ఎన్. మహేందర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా నారాయణ జన్మదిన వేడుకలు

- నారాయణకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి





**చేవెళ్ల జూలై 19(ప్రజా జ్యోతి):** రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ పులిమామిడి నారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి యువ నాయకులు కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి వర్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రూప్సింగ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమ నాయకుడిగా పార్టీలో పనిచేస్తున్న నారాయణ రాజకీయంగా మారింత ఉన్నత స్థాయికి ఎదగాలను ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మారయ్య రాముడు యాదవ్, కిరణ్, శ్రీనివాసరెడ్డి, సంతోస్, కుమార్, మాజీ సర్పంచులు నరహరిరెడ్డి, మల్లారెడ్డి, ఎంపీటీసీ విజయ్ కుమార్, వాటర్‌బోర్డు నాయకులు జగన్, యాదగిరిశివ, రాములు, రమేష్, వాసు, ఇబ్రహీం, మారుతీ ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రుణమాఫీ రైతన్నలు సంబరాలు

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
- చేవెళ్ల నియోజకవర్గం - ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్

**మొయినాబాద్ జూలై 19 (ప్రజా జ్యోతి)** చేవెళ్ల నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందని. అందులో భాగంగానే రైతు రుణమాఫీ చేసిందని చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా రైతుల సంక్షేమం కోసం ఒకే విడతలో 31 వేలకోట్ల రైతు రుణాలను మాకు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని. రాజేందర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన 6. గ్యారెంటీల అమల్లో భాగంగా రైతు రుణమాఫీ ప్రక్రియలో మొదటి విడతలో 1. లక్ష రూపాయల లోపు రుణాలను రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలి విడత రైతు రుణమాఫీతో 11 లక్షల 50 వేల మందికి రైతులకు చేకూరుతుంది అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు అంట కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన. అమలు చేసిన అన్ని కార్యక్రమాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాజేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.



# సేవాస్ఫూర్తిని చాటిన దండు సత్యం

- వాహనదారుల ఇక్కట్లు చూడలేక సొంత డబ్బులతో గుంతలు పూడ్చివేత
- అభినందనలు తెలిపిన గ్రామస్తులు
- ఇకనైనా అధికారులు పూర్తి మరమ్మత్తులు చేయించాలని వినతి







**చేవెళ్ల జూలై 19(ప్రజా జ్యోతి):** సీఎం, స్పీకర్,ఎంపీ ఎమ్మెల్యేలు ఎంతోమంది ఉన్నతాధికారులు వెళ్లే జాతీయ రహదారి అది. ప్రతిరోజూ వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రధాన మార్గం. ఆ హైవేపై గుంతలు ఏర్పడి ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారింది. ఇక్కడ ఎన్నో ప్రమాదాలు జరిగాయి. కానీ ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎవరూ బాధ్యతగా ముందుకొచ్చి ఆ గుంతలను పూడ్చే ప్రయత్నమూ చేయలేదు. చేవెళ్ల మండల కేంద్రంలోని కేజిఆర్ గార్డెన్ ముందు హైదరాబాద్ -బీజాపూర్ జాతీయ రహదారిపై గుంతలు పడడంతో ప్రయాణికుల పడుతున్న అవస్థలు చూడలేక అధికారులు స్పందించకపోవడంతో చేవెళ్ల గ్రామానికి చెందిన దండు సత్యం తన సొంత ఖర్చులతో కంకర డస్ట్ తో గుంతలను స్థానిక ట్రాఫిక్ పోలీసులతో కలిసి పూడ్చి తన సేవా గుణాన్ని సామాజిక బాధ్యతను చాటుకున్నాడు. దండు సత్యం చేసిన పనికి గ్రామస్తులు అభినందించారు. అసలు చేవెళ్లలో ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారా? అని గ్రామస్తులు అడుగుతున్నారు. చేవెళ్ల ప్రాంతంలో వివిధ గ్రామాలలో రహదారులపై కొద్దిపాటి వర్షానికి రోడ్లపై గుంతల కారణంగా చెరువులను తలపిస్తున్నాయని గుంతల మూలంగా ప్రజలు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని అధికారులకు రోడ్లపై ఏర్పడ్డ గుంతలు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు గ్రామాలను పట్టణాలను అభివృద్ధి చేస్తాం అంటున్న వాళ్లకి గుంతలను పూడ్చే తీరిక లేకుండా పోయిందా అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు రాజకీయ నాయకుల్లో వచ్చి రోడ్లపై ఏర్పడ్డ గుంతలను మరమ్మత్తులు చేయిస్తారని వేచి చూడడం కన్నా ఎవరికివారు తోచిన విధంగా రోడ్ల మరమ్మత్తులు చేసుకున్నదే మంచిది అని ప్రజలు అంటున్నారు.

# రైతు రుణమాఫీ ప్రక్రియ చారిత్రాత్మకం, హర్షణీయం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



**యాచారం, జులై 19 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో రైతు రుణమాఫీ ప్రక్రియ చారిత్రాత్మకం, హర్షణీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. 2022 మే 6 న వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించి రూ. 2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలలో ఒకటైన 2 లక్షల రైతు రుణమాఫీ తొలి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాన్ని ప్రాంభించడం శుభ పరిణామం అన్నారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని రైతు కళ్ళలో సంతోషాన్ని చూడడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహత్తర రుణమాఫీ చేపట్టిన సిఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి అన్నదాతల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ పదవి విరమణ వేడుకల్లో
## శేరింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూలై19 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లోని ప్రభుత్వ మండల ప్రజా పరిషత్ ఎ ా ం . ్ శ ా ల ల ో ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ పదవి విరమణను పురస్కరించుకొని వారి ఆహ్వానానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం కార్పొరేటర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు శివరాజ్ ని అభినందించారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ప్రధానంగా ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకొని దాన్ని సాధించడం కోసం నిరంతరం కఠోరంగా శ్రమ చేయాలని వివరించారు. ప్రస్తుత సమాజంలో సామజిక మధ్యమాల ప్రభావం విద్యార్థుల పై,యువత పై విపరీతంగా ఉందని దాని బారినుంచి విద్యార్థులను బయటికి తీసువస్తే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని దిశా నిర్దేశం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల కొరకు ఎంతో కృషి చేసారని, వారు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆయన ప్రార్ధించారు. పాఠశాల అభివృద్ధికి వారితో ఉన్న మధుర జ్ఞాపకాలను, అనుభవాలను పంచుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, కె ఎన్ రాములు, దివాకర్ రెడ్డి, నర్సింహా, మహేష్, సుభాష్, దివ్య, నిరూప, తుకారామ్ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ఫాకల్టీ : ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజ్, ఎంఈఓ వెంకటయ్య, శ్రీనివాస రావు, పాండురంగ రెడ్డి, విష్ణు వందన, హిమ బిందు, శోభ రాణి, సుజాత, ఎస్ అశ్విన్, తదితర పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీతో మల్కాపూర్ గ్రామంలో సంబరాలు

చేవెళ్ల జూలై 19(ప్రజా జ్యోతి): రైతులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయడంపై మాజీ ఎంపీటీసీ




బక్కారెడ్డి రవీందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు సంబరాలు చేసుకొని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన మాట కాంగ్రెస్ నెరవేర్చింది

– యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గణపురం తరుణ్



**చేవెళ్ల జూలై 19(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఘనపురం తరుణ్ అన్నారు. శుక్రవారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... రైతు రుణమాఫీతో గ్రామాలలో రైతులంతా సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ మహాసభలో రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానన్నారు రాహుల్ గాంధీ మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం సంతోషకరమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తున్నారన్నారు. రైతు కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. మొదటి దశలో లక్ష రూపాయల రుణమాఫీ చేసి ఆగస్టు 15 కల్లా రెండు లక్షల రుణమాఫీ హామీని నెరవేరుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతిగా రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

## కాంగ్రెస్ రుణమాఫీతో వారికి నిద్రపట్టడం లేదు

**బిఆర్ఎస్, బిజెపి నేతలు విమర్శలకు పనికి వస్తారు**

**కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు**

హైదరాబాద్,జూలై19: కాంగ్రెస్ ప్రాక్టికల్ పార్టీ.. కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రుణమాఫీ చేశారని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ బటన్ నొక్కితే సీఎం రేవంత్ రుణమాఫీ చేశారన్నారు. సినిమాల్లో రైతుల గురించి చూపించి డబ్బులు సంపాదించిన చిరంజీవి.. నల్లచట్టాల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నల్ల చట్టాలు తెచ్చిన మోడీకి మద్దతు ఇచ్చి.. రైతులకు అండగా ఉన్న రాహుల్ గాంధీకి మద్దతు ఎందుకు ఇవ్వలేదని అన్నారు. రుణమాఫీ చూసి బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు నిద్ర పట్టి ఉండదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కేటీఆర్‌కు ట్విట్టర్ పని తప్పా.. పనికి పనికిరాడని విమర్శించారు. మరోవైపు.. బీజేపీ దగ్గర పనితనమే లేదు.. మాటలు తప్పితే అని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. బీజేపీ రైతులను కుని చేసి మర్డర్ చేసింది.. రైతులను నల్ల చట్టాలతో హత్య చేశారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నేతల పిల్లలు రైతుల మీద నుండి కార్లు తీసుకు పోయారు.. దీని మీద కిషన్ రెడ్డి, బండి సంజయ్ మాట్లాడగలరా అని ప్రశ్నించారు. ఎండనక.. వాన అనక రైతులు ధర్నా చేస్త బీజేపీ నేతలు చంపలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిరంజీవి ఖైదీ నెంబర్ 150 సినిమా రైతుల మీద తీశారు.. రైతులు ఆత్మహత్య చేసుకోవడం పై తీశారు.. సినిమా తీసిన హీరో చిరంజీవికి, నిర్మాతకు డబ్బులు వచ్చాయన్నారు. బీజేపీ రైతులు ఆందోళన చేస్తే కాల్చి చంపిన చిరంజీవి ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. రాహుల్ గాంధీ ప్రాక్టికల్ మనిషి.. వాస్తవాలకు దగ్గరగా ఉంటారని జగ్గారెడ్డి తెలిపారు. సోనియా గాంధీ కుటుంబంకి ఉన్న గొప్పతనం అదన్నారు. రాహుల్ గాంధీ సినిమాలో హీరోల లాగా నటించలేదు.. దేశం అంతా కాలి నడకన నడిచారని పేర్కొన్నారు. సినిమాల్లో రైతుల గురించి చేసే వాళ్ళు.. బయట మోడీకి మద్దతు ఇదేం పద్ధతి అని ప్రశ్నించారు.

# పోలీస్ స్టేషన్ వచ్చే వారిపై సత్ప్రవర్తనతో మెలగాలి

### మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి

శామీర్ పేట్, జూలై 18,(ప్రజాజ్యోతి) శామీర్ పేట్ మండలంలోని పోలీస్ స్టేషన్ ను మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి సందర్శించారు. శుక్రవారం డీసీపీ పరిసరాలతో పాటు,రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు



సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పనితీరు, మండల పరిధి బౌగోలిక పరిస్థితులు, ముఖ్యమైన ప్రదేశాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏ విధంగా నియంత్రణ చేయాలి అనే అంశాలపై సూచనలు, సలహాలను అందించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని




త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చేయాలని తెలిపారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు, శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్, ఎస్ఐ లు, ఏఎస్ఐ లు,పీఏస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ జనగణన తరవాతే పంచాయతీ ఎన్నికలు

### నాలుగు గోడల మధ్య నిర్ణయాలు తీసుకోం
### బిఆర్ఎస్ చచ్చినపాముతో సమానం
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
### కేసీఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం
### ఏడు లక్షలకోట్ల అప్పు నెత్తినపెట్టిన ఘనుడు
### అరచాక పాలన సాగించిన కేసీఆర్: పొంగులేటి

**కరీంనగర్,జూలై19:** బీసీ జనగణన అనంతరం తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాలుగు గోడల మధ్య తాము ఏ నిర్ణయాలు తీసుకోవడం లేదని, తమది ప్రజా ప్రభుత్వమని



తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రజల మధ్యలో వారి అభిప్రాయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలిస్తుందని క్లారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వం కేంద్రంతో భేషజాలకు పోవడంతో తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లిందన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నట్లే, తెలంగాణకు సైతం న్యాయంగా రావాల్సిన నిధులను సక్రమంగా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము కోరుతున్నామని పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నామ మాత్రంగా కూడా మిగిలే ప్రసక్తేలేదని, గులాబీ పార్టీ పేకమేడలా కూలిపోతుందని.. వారే కూల్చుకుం టున్నారని మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు అధికారం ఇచ్చే పరిపాలన మీద ఫోకస్ చేయాలని కానీ, ప్రతిపక్ష నేతలు, లాయర్లు, జడ్జీలు, సినీ సెలబ్రిటీలు, రియల్ ఎస్టేట్ సంబంధించిన వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకునేందకు ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలపై ఫోకస్ చేశారంటూ మండిపడ్డారు. వేలకోట్లతో నిర్మించినా కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ అన్ని కుట్రల్ని ప్రజలకు అర్థమయ్యేలా చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాము అని, ఇంకా చంపాలని తాము అనుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాలను దిగమింగు కోలేక చెప్పాల్సి వస్తుందన్నారు. ధరణి పేరుతో రైతులు, పేదల భూములు ఇష్టారాజ్యంగా దోచుకున్నారు. ధరణి చట్టాన్ని సవరించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ మంచి చేస్తే మంచి అని చెబుతాం, కానీ వారి చెడును కూడా ప్రజలకు చూపించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. వేల కోట్ల ప్రజల సొమ్ముని కేసీఆర్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. నాలుగు గోడల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని, తమది ప్రజా ప్రభుత్వం కనుక, వారి అభిప్రాయాలకు అనుగుణంగా పాలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో బీసీ జనగణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అని బయటకి గొప్పలు చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు అప్పులు ఎందుకు చేసిందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సాయం అడిగితే నామోషీ అని మిషన్ భగీరథ లాంటి వాటికి గత ప్రభుత్వం నిధులు అడగలేదని చెప్పారు. తామెంతో చేశామని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లు గొప్పలు చెప్పిన మిషన్ భగీరథ పథకం నీళ్లు రాష్ట్రంలో ఇంకా 30 శాతం మందికి చేరలేదని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రం నుంచి సరైన నిధులు తేలేకపోయారని ఎద్దేవా చేశారు. జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ పదేళ్ల పాలనపై ధ్వజమెత్తారు. టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీ అని చెప్పి బీఆర్ఎస్ గా పేరు మార్చి పక్క రాష్ట్రాలతో గొడవలు పెట్టుకున్నారన్నారు. ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని, ఏడు లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎన్నో అరాచకాలను కేసీఆర్ పాల్పడ్డారని దుయ్యబట్టారు. ఫోన్ ట్యాపింగ్ తో పాటు ఇరిగేషన్, విద్యుత్ సంస్థల్లో కేసీఆర్ అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ త్వరలోనే పేకమేడ లాగా కూలిపోతుందన్నారు. రైతుబంధు నిధులను రుణమాఫీ కోసం వాడామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. రైతు భరోసా రైతులకు ఇచ్చి తీరుతామని చెప్పారు. ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కేసీఆర్ లాగా రుణమాఫీకి పదేళ్ల సమయం తీసుకోలేదని.. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రుణమాఫీ చేశామని తెలిపారు. వాస్తవాలను బిఆర్ఎస్ నేతలు ఇంకా ఒప్పుకోవడం లేదని, కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకుల మాదిరి గొప్పలకు వెళ్లడం లేదని ఉద్ఘాటించారు.బీఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. తాము గులాబీ పార్టీ లాగా గొప్పలకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ధనిక తెలంగాణను గత సర్కార్ అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాప్, ఇరిగేషన్, కరెంట్‌తో అరాచకాలు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు నమ్మొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులను ఆందోళనకు గురిచేసేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ నిర్ధారణకు మాత్రమే రేషన్ కార్డు ప్రమాణికమని తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు పేరుతో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు వేర్వేరుగా ఇస్తామని తెలిపారు. ఒకదానితో ఒకటి లింక్ పెట్టబోమని అన్నారు. కొత్త రేషన్ కార్డులకు మార్గదర్శకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏం చేయాలో అర్థం కావడం లేదని అన్నారు. తాము రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని ప్రకటించారు.కేసీఆర్ చేసింది పదేళల్లో 25 వేల కోట్ల రుణమాఫీ మాత్రమేనని అన్నారు.